www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

# వెలుతురు

రంగారెడ్డి। 15, ఫిబ్రవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 267, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS




## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారు

- బీజేపీ నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉంది
- ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ కీలకోపన్యాసం
- యూఏఈలో రెండోరోజు మోడీ పర్యటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు): ప్రపంచానికి పచ్చని , స్వచ్ఛమైన , సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. యూఏఈలో రెండ్రోజుల పర్యటనలో

మిగతా.. 2లో




## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు): తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థాన చలనం కల్పిస్తున్నది.





# అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకు?

- మరో పదేళ్లు నేనే సీఎం
- ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే
- నిరుద్యోగులు ఆందోళన పడొద్దు
- సమస్యను పరిష్కరిస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేత

హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు): పదేళ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎంగా మరో పదేళ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ కి ధైర్యం లేదని.. కానీ నల్గొండ పోయి మాట్లాడుతున్నారంటూ కౌంటర్ ఇచ్చారు.. పాలిచ్చే బర్రెని కాదని దున్నపోతును తెచ్చుకున్నారని కేసిఆర్ అంటున్నారు.. నిన్న అసెంబ్లీలో అటెండర్ రేసు గుర్రం వచ్చిందని చెప్పాడంటూ కౌంటర్ ఇచ్చారు. చచ్చిన పామును చంపే అలవాటు తమకు లేదన్నారు.

మిగతా.. 2లో

### కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా ?


- చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం లేదు
- మేడిగడ్డ కుంగిపోతే నీళ్లు నింపడం ఎలా సాధ్యమవుతుంది
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

2లో

## సివిల్స్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

- ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సి నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు): సివిల్స్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్ వచ్చేసింది. 1,056 ఉద్యోగాల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2024 పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్ లో ఫిబ్రవరి 14న మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రారంభించింది. బుధవారం నుంచి మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న నిర్వహించ నున్నారు. దీంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టులకు విడిగా నోటిఫికేషన్ ఇచ్చింది.టిఫికేషన్‌తో పాటు దరఖాస్తు ఫారమ్‌ను కూడా విడుదల చేసింది. దరఖాస్తు చేయడానికి ముందు వన్ టైమ్ రిజిస్ట్రేషన్చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి పొరపాటు జరగకూడదు. దరఖాస్తు చేసుకునే ముందు నోటిఫికేషన్‌ను జాగ్రత్తగా చదవడం అవసరమై ఉంటుంది. పరీక్షకు మూడు వారాల ముందు అడ్మిట్ కార్డ్‌ను విడుదల చేస్తారు.






## మాతృభాషను రక్షించుకోవాలి

- తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాషను నేర్పించాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు): ప్రతి ఒక్కరు తమ మాతృభాషను రక్షించుకోవాలని ఇంగ్లీష్ పై మోజు ఉండాలి కానీ తమ మాతృభాషను చంపుకోకూడదని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించి మాతృభాషను రక్షించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వసంత పంచమి(శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్పేట లోని మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తమ మాతృభాషను రక్షించుకోవాలని

మిగతా.. 2లో

# చేతకాకుంటే....

- సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా : హరీశ్‌రావు
- ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టండి
- తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా చూడండి
- కాళేశ్వరం కింద నీళ్లు పారింది
- 98వేలు కాదు.. 20లక్షల ఎకరాలకు నీరందింది
- పనిచేయకుండానే ప్రాణహిత 38వేల కోట్లకు ఎలా పెరిగింది?
- ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం రాజకీయం
- కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోంది

### రాజీనామా చేయ్ రేవంత్




హైదరాబాద్, ఫిబ్రవరి14(వెలుతురు): తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడిగారు. ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబుతున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎవరు ఎన్నేండ్లు ముఖ్యమంత్రి ఉండాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం. మీరు బాగా చేస్తే ఆదరిస్తారు.. లేదంటే బండకేసి కొడుతారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి కేసీఆర్‌ను కాల్చేయాలి, ఉరితీయాలని మాట్లాడిండు. ఆయన అలా మాట్లాడొచ్చా..? అని

మిగతా.. 2లో

## బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):




ఎట్టకేలకు బీజేపీ శాసనసభా పక్ష నేతను ఆ పార్టీ ఎంపిక చేసింది. శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వరరెడ్డికి బాధ్యతలు అప్పగించింది. మహేశ్వరరెడ్డిని బీజేఎల్పీ నేతగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించారు. బీజేఎల్పీ ఉప నేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డికి అవకాశం కల్పించారు. బీజేపీ శాసనమండలి పక్ష నేతగా ఏవీఎన్

మిగతా.. 2లో

# వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

- తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ
- పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు

హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు): తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన




అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది.జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా

మిగతా.. 2లో

# రైతు రుణమాఫీ ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?

### కాళేశ్వరం విషయంలో గోరంతను కొండంత చేయొద్దు

### ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### కోరంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఏడాదికి రూ. 1.36 లక్షల కోట్లు అవసరమని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. భారాస పదేళ్ల పాలనలో ఆర్థిక అభివృద్ధి జరిగిందంటూ గణాంకాలను చదివి వినిపించారు. కేసీఆర్ పాలనతో తెలంగాణలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరిట 13 హామీలు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువత, రైతు, మహిళా డిక్లరేషన్లు ప్రకటించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు లెక్కిస్తే 420 ఉన్నాయి. ఆరు గ్యారంటీల అమలకు ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ సరిపోదు. రుణమాఫీ సహా ప్రకటించిన డిక్లరేషన్లకు అయ్యే వ్యయం దీనికి అదనం. డిసెంబర్ 9న రైతు రుణాలను మాఫీ చేస్తామన్నారు.. అదే మేం అడుగుతున్నాం. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. 119 నియోజకవర్గాల్లో 4.16లక్షల ఇళ్లకు రూ.24వేల కోట్లు అవసరం. బడ్జెట్‌లో కేవలం రూ.7వేల కోట్లే కేటాయించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామన్నారు. ఇంటిలో ఒక్కరికే ఇచ్చినా రూ.20వేల కోట్లు కావాలి. ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. రైతు రుణమాఫీ ఏవిధంగా.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించుకున్నాం. నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో తెలంగాణలో పెద్ద ఎత్తున పంటలు పండుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చెప్పారు. మేడిగడ్డ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే రిపేరు చేయాలన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మరమ్మతులు చేసుకోవాలేగానే ప్రాజెక్టే సరి కాదన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా సభలో కోరం లేదంటూ భారాస అభ్యంతరం తెలిపింది. సమావేశాల నిర్వహణకు అవసరమైన సభ్యులు ఉన్నారని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తమ పార్టీ తరఫున సరైన సంఖ్యలో సభ్యులు ఉన్నప్పటికీ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లేలా భారాస సభ్యులు వ్యవహరిస్తున్నారన్నారు. సభను 10 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా.. ఆరు నిమిషాలు ఆలస్యంగా మొదలుపెట్టడం సరికాదని భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేవలం పది శాతం మంది సభ్యులు ఉంటే కోరం సరిపోతుందని.. అన్నీ తెలిసినా మాజీ మంత్రి హరీశ్‌రావు బుల్ డోజ్ చేస్తున్నారని శ్రీధర్‌బాబు ఆరోపించారు.

తమకు వేరే ఉద్దేశాలేమీ లేవని.. సభ నిర్వహణకు సహకరిస్తున్నామని భారాసకు చెందిన మరో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అధికార పార్టీ సభ్యులను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్‌పై చర్చ జరుగుతుంటే సీఎం, డిప్యూటీ సీఎం సభలో లేరని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. తమతో పాటు అధికారులు కూడా ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డిప్యూటీ సీఎం వచ్చాక వివరణ ఇస్తారన్నారు. అనంతరం చర్చను కొనసాగించారు.

## పుతిన్ వెనక్కి తగ్గితే హత్య చేస్తారు..

### ఉక్రెయిన్‌తో యుద్ధంలో పుతిన్ ఓడిపోడు

### ఎల్లన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** టెస్లా కంపెనీ ఓనర్ ఎల్లన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్దంలో ఒక వేళ ఉక్రయిన్ యుద్దం నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెనక్కి తగ్గితే, అప్పుడు అతన్ని హత్య చేసినా ఆశ్చర్యం లేదన్నారు. సోమవారం ఓ సభలో ఎల్లన్ మాస్క్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ ఓడిపోడు అని ఎల్లన్ మాస్క్ స్పష్టం చేశారు. యుద్ధంతో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌కు మరింత సహాయాన్ని అందించ డానికి అమెరికా సేనేట్‌లో బిల్లు పెట్టిన నేపథ్యంలో మస్క్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వార్‌లో పుతిన్ ఓడిపోరన్న అభిప్రాయాలను మస్క్ సమర్తించారు. ఉక్రెయిన్ గెలుస్తుందనే కల్పిత ప్రపంచంలో ఉండవద్దని పేర్కొన్నారు. బిల్లుకు మద్దతు ఇవ్వడం అంటే.. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని పొడిగించడమే అవుతుందన్నారు ఎల్లన్ మాస్క్. యుద్ధాన్ని కొనసాగించాలన్న వత్తిడి పుతిన్‌పై ఉందన్నారు. ఒకవేళ ఆయన వెనక్కి తగ్గితే, అప్పుడు ఆయన్ను హతమారుస్తారని మస్క్ పేర్కొన్నారు. 95 బిలియన్ల డాలర్ల సాయాన్ని అందించేందుకు అమెరికా సేనేట్‌లో బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. ఉక్రెయిన్, రష్యా దేశాల మరణాలు రెండు వైపులా ఆగాలని ఆశిస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఒకవేళ రష్యాలో ప్రభుత్వం మారాలని భావిస్తే, అప్పుడు దానికి తగిన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. కానీ ఆ వ్యక్తి పుతిన్ కన్నా కఠిన వ్యక్తే అయి ఉంటాడని ఆయన పేర్కొన్నారు.

## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..
భాగంగా బుధవారం రెండోరోజు మోడీ పర్యటన కొనసాగుతోంది. దుబాయ్‌లో జరిగిన ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ ప్రసంగించారు. ప్రపంచానికి స్వచ్ఛమైన, ఆకుపచ్చ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని మోడీ నొక్కి చెప్పారు.అలాగే ప్రపంచానికి అంటువ్యాధులు లేని ప్రభుత్వాలు అవసరమని స్పష్టం చేశారు. భారతదేశంలోని ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని చెప్పుకొచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరిగిందని.. బీజేపీ యొక్క ఉద్దేశం.. నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉందని తెలిపారు. పాలనలో ప్రజల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని మోడీ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తం మోడీ మంగళవారం యూఏఈలోని అబుదాబికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో మోడీకి ఘనస్వాగతం లభించింది. అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్షించారు. అలాగే ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. భారతీయులు-యూఏఈతో మంచి సంబంధాలు కోరుకుంటున్నారని మోడీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ఈ రోజు అబుదాబిలో నిర్మించిన తొలి హిందూ దేవాలయాన్ని మోడీ ప్రారంభించనున్నారు.

## వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి..
పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామీనిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

## బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి

మొదటిపేజీ తరువాయి..
రెడ్డిని ఎంపిక చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే ఎవరిని శాసనసభా పక్ష నేతగా నియమిస్తారనే చర్చ చాలా రోజులుగా జరుగుతోంది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం పూర్తైన తర్వాత బీజేపీ పక్షనేతను ఎంపిక చేస్తారని భావించారు. కానీ బీజేపీ మాత్రం ఈ నిర్ణయాన్ని వాయిదా వేస్తూ వచ్చింది. బీజేపీ నుంచి గెలిచిన ఏడుగురు సభ్యుల్లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సీనియర్. ఆయన 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఆయననే బీజేఎల్పీ నేతను చేస్తారని ప్రచారం జరిగింది. 2023 ఎన్నికల ముందు వరకు రాజాసింగ్ ను కొంతకాలం పార్టీ సస్పెండ్ చేసింది. నిత్యం వివాదాల్లో ఉండే ఆయన ఆ తర్వాత ఏ పార్టీలోనూ చేరలేదు. బీజేపీ అధిష్టానం తనను తిరిగి పార్టీలోకి తీసుకుంటుందని వేచి చూశారు. రాజాసింగ్ భావించిన విధంగానే కాషాయ పెద్దలు ఆయనపై కరుణ చూపారు. ఆయనపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేశారు. ముచ్చట మూడోసారి విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. కానీ ఆయనకు బీజేఎల్పీ నేత బాధ్యతలు మాత్రం అప్పగించకపోవడాన్ని కారణమేంటనే చర్చ జరుగుతోంది. నిర్మల్ నుంచి గెలిచిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాజకీయాల్లో సీనియర్ నాయకుడు. చాలా కాలం కాంగ్రెస్ లో ఉన్న ఆయన .. అసెంబ్లీ ఎన్నికలకు కొంతకాలం ముందు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ శాసనసభా పక్ష నేత ఎంపిక విషయంలో తొలి నుంచి ఆయన పేరు తెరపైకి వచ్చింది. సీనియర్ నేత ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని బీజేపీ పెద్దలు భావించారు. కామారెడ్డి నుంచి గెలిచిన వెంకటరమణారెడ్డి పేరు కూడా బీజేఎల్పీ నేత ఎంపికలో పరిశీలనలోకి వచ్చింది. మాజీ సీఎం కేసీఆర్ పై గెలిచిన ఆయనకే శాసనసభ పక్ష నేత పదవి ఇవ్వాలనే చర్చ జరిగింది.

## మాతృభాషను రక్షించుకోవాలి

మొదటిపేజీ తరువాయి..
ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకు మాతృభాషను నేర్పించాలని ఇతర భాషలపై మోజు పెంచుకోవాలి తప్ప తమ మాతృభాషను చంపుకోకూడదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా కేంద్రప్రభుత్వం మన దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఇంకా నెలకొని ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంస్థలు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా దేశంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని అందులో ప్రాంతీయ భాషలకు కూడా ప్రాధాన్యాన్ని కల్పించడం జరిగిందని ఎవరైనా తమకు నచ్చిన మాతృ భాషలో చదువుకోవచ్చు పరీక్షలను రాయవచ్చని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి జన్మదినం సందర్భం 108 కలశాల జలాలతో అభిషేకం చేశారు. పద్మశాలి సంఘం తరఫున అందజేసిన చేనేత పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..
10 ఏళ్ల క్రిందట కేసిఆర్ పెట్టిన సంతకాలు ఇప్పుడు గుదిబండగా మారాయని.. అడ్డా మీద కొట్లడటం కాదు చట్ట సభలోకి రావాలంటూ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్స్ కు రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గంజాయిని మాట వినిపించకు దదని.. గంజాయిపై ఉక్కుపాదం మోపాలంటూ పిలుపునిచ్చారు. డిసెంబర్ 7న ఇదే వేదికలో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధి సమక్షంలో ప్రమాణం చేసినపుడు ఎంత ఆనందం కలిగిందో.. నియామక పత్రాలు అందిస్తుంటే.. అంతకంటే ఎక్కువ ఆనందంగా ఉందంటూ వ్యాఖ్యానించారు. తమకు కుటుంబం అంటే తెలంగాణ ప్రజలని.. పరీక్షలు రాసి ఎదురుచూసి నిరాశకు గురైన వారికి అండగా ఉండాలని కాంగ్రెస్ భావించిందన్నారు.2014 లో రాష్ట్రం వచ్చాక నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు వస్తాయని భావించారని.. అలా రాలేదనన్నారు. గత ప్రభుత్వం వారి కుటుంబం గురించే ఆలోచించిందని.. న్యాయస్థానాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించే అవగాహన గత ప్రభుత్వ పెద్దలకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అందరి సమస్యలపై దృష్టి పెట్టామని.. అందరికీ తాను అండగా ఉంటానని.. ఎలాంటి సమస్యా రానియ్యనంటూ పేర్కొన్నారు. స్టాఫ్ నర్స్, సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చాం.. నేడు కానిస్టేబుల్ నియామకాల పత్రాలు ఇస్తున్నాం.. నిరుద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా..?



**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** ఆరవ రోజు అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి.మేడిగడ్డ మొత్తం కుంగిపోయి ఉంటే.. చూడటానికి కూడా రాని బీఆర్ఎస్ సభ్యులు.. బ్యారేజీ కుంగుబాటుకు కాంగ్రెస్సే కారణమని ఎలా మాట్లాడుతారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఫైరయ్యారు. ఇరిగేషన్ పై తెలంగాణ అసెంబ్లీలో రసాభాస జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం హోదాలో ఉన్న ఒక వ్యక్తి గురించి ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉన్న కేసీఆర్ మాట్లాడిన తీరును తప్పుబట్టారు. ఏం పీకడానికి మేడిగడ్డ వెళ్లారని అనడం సబబు కాదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్యాంట్ ఊడపీకారని, ఉన్న అంగీని కూడా ప్రజలు పీకేస్తారన్నారు. ముఖ్యమంత్రిని ఏం పీకడానికి వెళ్లారని అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిన్న నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహించిన సభలో కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వస్తే.. రేపు సాయంత్రం వరకూ చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం లేదన్నారు. మేడిగడ్డపై ప్రజలకు సమాధానం చెప్పలేక కేసీఆర్ ఫాంహౌస్ లో పడుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ చూడటానికి మేడిపండులా ఉందని దుయ్యబట్టారు. మేడిగడ్డ కుంగిపోతే నీళ్లు నింపడం ఎలా సాధ్యమవుతుందని బీఆర్ఎస్ సభ్యుల్ని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రులుగా పనిచేసిన హరీష్ రావు, కేసీఆర్ లకే మేడిగడ్డ బాధ్యతల్ని అప్పగిస్తామని, మేడిగడ్డలో నీళ్లు నింపి.. అన్నారం, సుందిళ్లలో నీళ్లు ఎలా పోస్తారో చేసి చూపించాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ వీధి నాటకాలు ఆడుతున్నారని, చర్చకు రావడానికి భయమేసే మేడిగడ్డను చూడటానికి రాలేదని దుయ్యబట్టారు.అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 నెలలైనా పూర్తి కాకుండానే ఆరు గ్యారెంటీలపై అబద్ధాలు చెప్పామనడం సరికాదన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, లక్షరూపాయల రుణమాఫీ హామీలను బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గాలికి వదిలేసిందని విమర్శించారు. తామిచ్చిన ఆరు గ్యారెంటీలను చేసి చూపిస్తామన్నారు. ప్రజలు రెండేళ్ల అవకాశమిచ్చినా.. విద్యను, వైద్యను గాలికి వదిలేసి, నిరుద్యోగులను మోసం చేసి, రైతులను నిట్టనిలువునా ముంచేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ దే నని ఎమ్మెల్యే రాజగోపాల్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చేసి చూపిస్తామన్నారు. దమ్ముంటే కేసీఆర్ ను అసెంబ్లీకి రమ్మనండి అని అడిగితే.. పారిపోతారని విమర్శించారు. అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

## కాంగోలో పడవ మునక.. 37మంది మృతి!

**కాంగో,ఫిబ్రవరి14(వెలుతురు):** కాంగోలో పడవ మునక.. 37మంది మృతి! తూర్పు కాంగోలోని కివు నదిలో ఓ బోటు మునిగిపోయింది. ఆ చెక్కపడవలో ప్రయాణిస్తున్న 50 మందిలో అత్యధికులు ఈ దుర్ఘటనలో మృతి చెందినట్టుగా తెలుస్తోంది. కివు నదిని దాటుతున్న ఆ పడవలో ప్రయాణికులతో పాటు 20 బస్తాల సిమెంట్ ఉన్నట్టు చెబుతున్నారు. అధిక బరువే పడవ మునకకు కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. మొత్తం పది మంది ప్రాణాలను రక్షించుకోగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగిలిన 37 మంది కోసం ముమ్మర గాలింపు సాగుతోంది. కాంగోలో పడవ మునక ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటుంటాయి. గత నెలలో మైడాంబే నదిలో బోటు మునిగిపోవడంతో 22 మంది చనిపోయారు. నిరుడు ఏప్రిల్‌లో కివు నదిలో ఆరుగురు మృతి



చెందగా.. 64 మంది ఆచూకీ తెలియలేదు. నిబంధనలను తోసిరాజని.. ఓవర్‌లోడింగ్ చేయడమే పడవ ప్రమాదాలకు ప్రధాన కారణం.

## కొనసాగుతున్న బదిలీల పర్వం

### మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదితీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురుపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన న్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లును తెలంగాణ ఆబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది.

# చేతకాకుంటే.... రాజీనామా చేయ్ రేవంత్

మొదటిపేజీ తరువాయి..
హరీశ్‌రావు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ పెరిగిందని, దానికేదో మేం కారణమన్నట్లు కాంగ్రెస్ బురదజల్లడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ విషయంపై వివరణ ఇద్దామంటే మాకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదు.. గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. సభలో అవకాశం ఇవ్వకపోతే మీడియా పాయింట్‌కు వెళ్దామంటే అడ్డుకున్నారు. మీడియా సమావేశం ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. 2007లో ప్రాణహిత - చేవెళ్లకు జీవో ఇచ్చారు. 17 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు పనులు చేస్తామని జీవోలో పేర్కొన్నారు. 2008లో దాన్ని రూ. 38 వేల 500 కోట్లకు తెచ్చారు. ఏ పనులు చేయకుండానే అంచనాలు ఎందుకు పెరిగాయి. మళ్ల ఒక్క సంవత్సరం లోగా సీడబ్ల్యూసీకి రూ. 40 వేల కోట్లతో డీపీఆర్ పంపించింది ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇది నిజం కాదా..? ఈ రోజుకు ఆ రోజుకు ఎంత మార్పు వచ్చింది. నాడు 14 టీఎంసీల రిజర్వాయర్లు ఉంటే.. ఇవాళ 141 టీఎంసీల రిజర్వాయర్ల సామర్థ్యంతో కాళేశ్వరం కట్టాం. మరి ఈ రిజర్వాయర్లు కట్టాలంటే రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. భూసేకరణ చేయాలి. మూడు బ్యారేజీలు, పంపు హౌస్‌లు కట్టాల్సి ఉంటుంది. మరి ప్రాజెక్టు కాస్ట్ పెరగదా..? అని హరీశ్‌రావు నిలదీశారు. కల్వకుర్తి ఎత్తిపోతల విషయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి కాలయాపన చేశారు. బాబు శిలాఫలకాలు వేస్తే రాజశేఖర్ రెడ్డి మొక్కలు పెంచారు.. రాజశేఖర్ రెడ్డి శిలాఫలకాలు వేస్తే బాబు మొక్కలు పెంచారు. కానీ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. 2014లోనే 90 శాతం పూర్తి చేశామని చెప్పారు. మరి 13 వేల ఎకరాలకు ఆయకట్టు ఇచ్చారు. కల్వకుర్తి కింద 3 లక్షల 30 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉండే. మరి ఎందుకు ఇవ్వలేదు. మేం వచ్చిన తర్వాత దృష్టి పెట్టి 3 లక్షల 7 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కెనాల్స్ బాగు చేసి నీళ్లు అందించాం. కాళేశ్వరంలో కూడా 90 శాతం మేజర్ పనులు అయిపోయాయి. కేవలం మైనర్స్, సబ్ మైనర్స్ తవ్వాలి. మేం కల్వకుర్తిలో చేయలేదా..? మీరు కాళేశ్వరంలో చేయలేరా..? అని ప్రశ్నించారు. నెట్టెంపాడు కింద మీరు 90 శాతం పూర్తయిందని చెప్పి 2,300 ఎకరాలకు సాగునీళ్లు ఇస్తే.. మేం పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షా 40 వేల ఎకరాలకు నీళ్లందించాం. బీమా కింద 12 వేల ఎకరాలకు మీరు నీళ్లు ఇస్తే.. మేం కాల్వలు పూర్తి చేసి లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కాళేశ్వరం విషయంలో మీరు చేయాల్సింది కాల్వలు తవ్వి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వండి. మేడిగడ్డపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తానే ఓపెన్‌గా డిమాండ్ చేశాను. నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుని పునరుద్ధరణ చర్యలు చేపట్టండి. ఆలస్యం చేస్తే ప్రజలకు సాగు, తాగునీటికి కష్టాలు వస్తాయని హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దుష్ప్రచారం చేస్తోంది మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కొత్త ఆయకట్టు 98,570 ఎకరాల గురించే మాట్లాడుతుందని తెలిపారు. కాళేశ్వరం కింద మొత్తం 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ఆయకట్టు గురించి ఇంజినీర్లు చెప్పబోతుంటే వారిని దబాయించే ప్రయత్నం చేశారు సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు. మంత్రులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం.. 98570 ఎకరాలు కొత్త ఆయకట్టు అని పేర్కొన్నారు. 15 రోజుల క్రితం కొండా సురేఖ రంగనాయక సాగర్ నీటిని విడుదల చేస్తూ లక్షా 10 వేల ఎకరాలకు నీళ్లు విడుదల చేస్తున్నానని చెప్పారు.

మరి మంత్రుల రిపోర్టుకు, కొండా సురేఖ మాటలకు తేడా ఉంది కదా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 456 చెరువులను కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్స్ ద్వారా కలపడం జరిగింది. దీనికింద 39,146 ఎకరాలకు నీళ్లు వచ్చాయన్నారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం నీళ్లను కలిపిన తర్వాత.. అక్కడ కూడా 2143 చెరువులను నింపడం జరిగింది. దాంతో ఒక లక్షా 67 వేల 50 ఎకరాలకు నీళ్లు వచ్చాయి. ఇది కాకుండా ఎస్సారెస్పీ స్టేజీ 1లో తొమ్మిదిన్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే ఐదారు లక్షలకు మించి నీళ్లు పారలేదు. కానీ కాళేశ్వరంతో కనెక్ట్ చేసిన తర్వాత తొమ్మిదిన్నర లక్షల ఎకరాలకు నీళ్లు పారాయి. ఎస్సారెస్పీ స్టేజీ-2ని గత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు. సర్కారు తుమ్మలు మొలిస్తే.. మేం పునరుద్ధరించాం. కాళేశ్వరం ప్రాజెక్టును అనుసంధానం చేసి రెండు పంటలకు నాలుగన్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కాంగ్రెస్ హయాంలో ఒక్క చుక్క నీరు రాలేదు. కాళేశ్వరం నీళ్లతో పంటలు కాపాడుకున్న పరిస్థితి. వాస్తవానికి కొత్త ఆయకట్టు కానీ, చెరువుల కింద వచ్చిన ఆయకట్టు కానీ, స్థిరీకరణ చేసింది కలిపితే మొత్తం 20 లక్షల ఎకరాలకు ప్రయోజనం అందింది కాళేశ్వరం ద్వారా. ఈ వాస్తవాన్ని మరుగున పెట్టి కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ రెండు, మూడు ఎంపీ సీట్ల కోసం వరద, బురద రాజకీయాలకు పాల్పడుతోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని.. రేపటి తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవధార అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ భూముల్లో పెరిగిన ఊటలు, ఉబికివస్తున్న బోరు బావులు కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు. కూడవెల్లి, హల్దీవాగు, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కింద పచ్చని పంటలు కనబడుతున్నాయంటే అది కాళేశ్వరం ఫలితమే అని చెప్పారు. బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన దాని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టను డ్యామేజ్ చేయాలని దుష్ట పన్నాగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతోంది. తీవ్రంగా ఖండిస్తున్నాం ఆ సంఘటనను అని తాము అసెంబ్లీలో ఇప్పటికే చెప్పాం. ఏ విచారణకైనా సిద్ధమని మేం అసెంబ్లీలో చెప్పాం. దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పాం. కానీ పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరాం. కానీ ప్రభుత్వం పునరుద్ధరణ మీద దృష్టి పెట్టకుండా దుష్ట రాజకీయాలకు పాల్పడుతోంది.

గత చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగలేదన్నట్టు చేస్తున్నారు. మన ఉమ్మడి రాష్ట్రంలో 1958లో కడెం ప్రాజెక్టు కట్టగానే గేట్లతో సహా కొట్టుకుపోయింది. తిరిగి పునరుద్ధరించారు. తిరిగి 1995లో కట్ట మొత్తం కొట్టుకుపోయింది. 1981, 1999లో సింగూరు డ్యాం పాక్షికంగా కొట్టుకుపోయింది. 2010లో ఎల్లంపల్లి బ్యారేజీ స్పిల్ వే కొట్టుకుపోయింది. 2004లో సాత్నాల ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ కొట్టుకుపోయింది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఇవాల్టికి కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్టలో ఫ్లై ఓవర్ కడుతుంటే కూలిపోయింది. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. పోలవరంలో డయాఫ్రేమ్, గైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయింది. ఏదన్న మేజర్ ప్రాజెక్టు నిర్మించినప్పుడు ఇలాంటి ఘటనలు జరిగితే చర్యలు తీసుకుంటారు. రైతాంగానికి నష్టం జరగకుండా పునరుద్ధరణ చర్యలు తీసుకుంటారు. కానీ ఈ ప్రభుత్వం కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.



## కేంద్రంలో సంత్ పూజశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ లో బుధవారం ఉదయం 8 గంటలకు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును గిరిజనుల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సెలవుదినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ గిరిజన నాయకులు నేతలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఇసుక అక్రమ డంపులపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

**సిద్దిపేట రురల్, వెలుతురు ఫిబ్రవరి14:** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్



ఫోర్స్ పోలీసులు ఈరోజు సాయంత్రం సమయమున చిన్న కోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ ఉన్నదని నమ్మదగిన సమాచారం పై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది వెళ్లి డంపును గుర్తించి చిన్నకోడూరు పోలీసులకు అప్పగించగా వారు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటారు.


ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన మరియు పేకాట జూదం గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



## బచ్చుగూడ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మరియు బీరప్ప స్వామి వార్ల జాతర

### స్వామి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, వెలుతురు ఫిబ్రవరి 14:** పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు బీరప్ప స్వామి వార్ల జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు..



# బండి పాదయాత్రతో వినోద్ రావు వెన్నులో వణుకు పుడుతోంది

- లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదు బిఆర్ఎస్ గోదావరిలో కొట్టుకుపోవడం ఖాయం
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం బండి సంజయ్ 9వేల కోట్ల నిధులు తెచ్చారు
- పార్లమెంట్ ఎన్నికల్లో నాన్ లోకల్ వినోద్ రావును వరంగల్ పొలిమేర్లకు తరుముతాం
- దొరల గడీలు బద్ధలైన కుల అహంకారపు మాటలు ఆగడం లేదు
- నిఖార్సయిన నాయకుడు బండి సంజయ్ పై అవాకులు చెవాకులు పేల్చితే ఖబడ్దార్ వినోద్ రావు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు..మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ హెచ్చరిక

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 14:**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై విజన్ లేని నాయకుడు మాజీ ఎంపీ వినోద్ రావు అని, ఎంపీ బండి సంజయ్ పాదయాత్రతో వినోద్ కుమార్ వెన్నులో వణుకు మొదలైందని, సంజయ్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదారణను చూసి ఓర్వలేక కుళ్ళు కుటిల బుద్ధితో అసత్య ప్రచారాలకు తెర లేపుతున్నాడని.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఆరోపించారు. బుధవారం ఒక పత్రికా ప్రకటన లో గుగ్గిళ్ళపు రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం బండి సంజయ్




సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చారని స్పష్టం చేశారు స్మార్ట్ సిటీ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం కాదా .. రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రతి పైసాను రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే చేసిన పనిని చెప్పుకోవడంలో తప్పేంటి అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు ఏ విధంగా కుంగిందో అలానే బిఆర్ఎస్ పార్టీ గోదావరిలో కొట్టుకపోవటం ఖాయమని పార్లమెంట్ ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని ఎద్దేవా చేశారు.

ఓటమిని ముందే గుర్తెరిగిన వినోద్ కుమార్ ఈరోజు బండి సంజయ్ పై చేస్తున్న వ్యాఖ్యల మాదిరిగా ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినటువంటి దురాగతాలను ఎందుకు ఖండించడం లేదని, నాటి వ్యవస్థను ఎందుకు తప్పు పట్టడం లేదని విమర్శించారు. స్మార్ట్ సిటీ లో అవకతవకలు, బంధుప్రీతితో మేయర్ సునీల్ రావు ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌ను అవినీతి కూపంలా మార్చారని మండిపడ్డారు. దొరల గడీలు బద్దలైన వినోద్ కుమార్ కుల అహంకారపు మాటలు మాత్రం ఆగడం లేదని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాన్ లోకల్ అయినటువంటి వరంగల్ డ్రామా కంపెనీ అధినేత వినోద్ కుమార్ ను అదే వరంగల్ పొలిమేరలకు బిజెపి కార్యకర్తలు కంకణ బద్దులై తరుముతారాని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ ఇంటినే అడ్డాగా మార్చుకొని డ్రామా కంపెనీ కార్యకలాపాలు ఎలా నడుపుతున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమార్ పై అవాకులు చవాకులు పేల్చితే ఖబర్దార్ అడ్డు వినోద్ కుమార్ ను హెచ్చరించారు. అసత్యాలు చెప్పి తప్పుదోవ పట్టిస్తే కరీంనగర్ ప్రజానీకం నేడు బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరని గుర్తుతెరగాలని హితుపలికారు.

### ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న
# ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

- హనుమకొండ
డీఈఓ డా.అబ్దుల్ హై గారికి వినతి పత్రం
ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**హనుమకొండ, వెలుతురు, ఫిబ్రవరి 14:**
హనుమకొండ జిల్లా విద్యార్థుల సమస్యల పైన హనుమకొండ జిల్లా డీఈఓ డా.అబ్దుల్ హై గారికి వినతి పత్రం అందించారు. ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నారు. ఫీజులు కట్టలేదని ఎండలో నిలబెడుతున్నారు. ప్రవేట్ స్కూల్ యజమాన్యం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పెడచెవ్విన



పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారు. టెట్టు క్వాలిఫై కానీ టీచర్లతో టీచింగ్ చేపిస్తున్నారు. వ్యాలిడిటీ అయిపోయినటువంటి స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం , విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు తెచ్చి ఆత్మహత్యలు చేసుకుని ఫీజులు కడుతుంటే ప్రభుత్వ నాయకులు స్పందిస్తలేరు. 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే ఆ జీవోను అమల్లోకి తెస్తలేరు. ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలి. ప్రవేట్ స్కూల్ లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి.అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి. విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, కుమార్ ముదిరాజ్, భోగం సంధ్య,ముచ్చర్ల మల్లేష్ పాల్గొన్నారు.



## విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేటర్ దారుణ హత్య

### భూ వివాదమే కారణమా? - అనే కోణంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**కొల్చారం, ఫిబ్రవరి 14 (వెలుతురు న్యూస్):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేటర్ గా పని చేస్తున్న నరేష్ మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. పోలీసుల కథనం ప్రకారం వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన తట్కూరి నరేష్(35) గత కొంతకాలంగా అంసాన్పల్లి విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పదునైన మారణాయుధాలతో తలపై, మెడపై భాగాలలో బలంగా గాయపరిచి హతమార్చారు.



బుధవారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రమేష్ అటుగా వెళుతూ విద్యుత్ ఉపకేంద్రంలో ఎవరు లేకపోవటాన్ని గమనించి వెళ్లి చూడగా ఆపరేటర్ నరేష్ రక్తపు మడుగులో విగత జీవుడై కనిపించాడు.

రేషన్ డీలర్ రమేష్ వెంటనే కొల్చారం పోలీసులకు సమాచారం అందజేయగా మెదక్ డిఎస్పి ఫణిందర్, మెదక్ రూరల్ సిఐ కేశవులు, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్స్ ను తెప్పించి ఆధారాలు పరిశీలించగా పోలీసు జాగిలం కొంగోడు వైపు కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. కాగా బాధితునికి తన గ్రామంలో గత కొద్దికాలంగా పలువురితో భూ తగాదాలు ఉన్నట్లు తెలియ వచ్చింది. కాగా బాధితునికి భార్య విజయలక్ష్మి ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలియజేశారు. భార్య విజయలక్ష్మి దర్యాప్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**
తెలంగాణ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన నిర్మల్ శాసనసభ్యులు ఏల్లేటి మహేశ్వర్ రెడ్డి అన్న గారికి హార్దిక శుభకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి..



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**
బీజేపీ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎనికైనా కామారెడ్డి శాసనసభ్యులు కాటపల్లి వెంకటరమణ రెడ్డి అన్నగారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

# సంపాదకీయం..

## రణరంగమైన రైతుల 'ఢిల్లీచలో'


తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి.

పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరియాణాలోని జింద్ వద్దా కర్షకులు ముందుకు వెళ్లకుండా రహదారిపై కాంక్రీటు స్లాబులు, ఇనుప మేకులు, ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేశారు. అయినా వెనక్కి తగ్గని రైతులపై బాష్ప వాయుగోళాలను ప్రయోగించారు. శంభువద్ద జరిగిన ఘర్షణలో డీఎస్పీసహా 24మంది పోలీసులు గాయపడ్డారు. వారిని అంబాలాలోని ఆసుపత్రికి తరలించారు. 60 మంది రైతులూ గాయపడ్డారు. హరియాణాలో 64 కంపెనీల పారా మిలిటరీ బలగాలను, 50 కంపెనీల పోలీసులను మోహరించారు. పంజాబ్‌వైపు నుంచి హైవే మార్గం ద్వారా ఢిల్లీలోకి ప్రవేశించే రైతులను అడ్డుకునేందుకు అంబాలా-శంభు సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన భారీ సిమెంటు దిమ్మెలను గ్రామస్థులు, రైతులు సోమవారం రాత్రి తొలగించారు. జాతీయ రహదారులపై అడ్డంకులను తొలగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై కేంద్రంతోపాటు పంజాబ్, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలకు పంజాబ్, హరియాణా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘ్ సభ్యులు దేశ రాజధానికి ట్రాక్టర్లలో బయలుదేరారు. తాము సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండానే ఢిల్లీ చలో చేపడతామని తెలిపారు. చర్చల్లో కేంద్ర మంత్రుల నుంచి సానుకూల నిర్ణయాలు ఏమీ రాలేదన్నారు. భద్రత పేరుతో హరియాణా, పంజాబ్ ప్రజలను వేధిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. పంజాబ్, హరియాణా సరిహద్దులను అంతర్జాతీయ సరిహద్దు మాదిరి మార్చేశారని విమర్శించారు. తాము ప్రభుత్వంతో చర్చలకు ఇప్పటికీ సిద్ధమేనని తెలిపారు.

ఇదిలావుంటే, సంబంధిత వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరపకుండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని తొందరపడి తీసుకురాలేమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా తెలిపారు. ఎంఎస్పీ గ్యారంటీకి సంబంధించిన డిమాండుపై రైతులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ నిరసనను అప్రతిష్ఠ పాలు చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను హెచ్చరించారు. రెండు రౌండ్ల చర్చల్లో కర్షకుల అనేక డిమాండ్లను అంగీకరించామని, కొన్ని అంశాలపై ఇంకా ఒప్పందం కుదరలేదని కేంద్ర మంత్రి చెప్పారు. మరోవైపు, బవానా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా ఉపయోగించేందుకు కేంద్రం చేసిన ప్రతిపాదనను ఢిల్లీ ప్రభుత్వం తిరస్కరించింది. రైతులను అరెస్టు చేసి జైల్లో వేయడాన్ని అంగీకరించబోమని, ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని ఢిల్లీ హోం మంత్రి కైలాశ్ గెహ్లోట్ లేఖ రాశారు. ఇక, ఢిల్లీలో ప్రవేశించే సరిహద్దుల్లో భారీగా మోహరించిన పోలీసులు పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముళ్ల కంచెలను, కాంక్రీట్ శ్లాబ్‌లను, టైర్లను అడ్డుగా పెట్టారు. నగరంలో ట్రాఫిక్‌ను మళ్లించారు. 144 సెక్షన్ విధించిన పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గాజీపుర్ సరిహద్దు వద్ద కాంక్రీట్ బారికేడ్లతో రహదారిని మూసివేశారు. టిక్రీ సరిహద్దులనూ మూసివేశారు. పోలీసులు చేసిన భద్రతా ఏర్పాట్లతో ఢిల్లీలోకి దారితీసే మార్గాల్లో వందలాదిగా వాహనాలు నిలిచిపోయాయి. గాజీపుర్ వద్ద, ఢిల్లీ-నోయిడా చిల్లా సరిహద్దువద్ద భారీగా వాహనాలు నిలిచి చోదకులకు చుక్కలు కనిపించాయి. ఒక కిలోమీటరు దూరానికి గంట పట్టిందని చోదకులు వాపోయారు. గురుగ్రాం ప్రాంతంలోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దిల్లీ నుంచి ఘాజీపుర్ మీదుగా బరేలీ, మేరఠ్, ముజఫర్‌నగర్, రిషీకేశ్, దేహ్రాదూన్, ముస్సోరి, మురాదాబాద్, నైనితాల్ వెళ్లా మార్గాల్లో వాహనాలు నెమ్మదిగా నడిచాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో ఎర్రకోటను సోమవారం రాత్రి నుంచే మూసి ఉంచినట్లు పురావస్తుశాఖ అధికారి ఒకరు తెలిపారు. మధ్య దిల్లీలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. పార్లమెంటుకు భద్రతను పెంచారు. దిల్లీలో 9 మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ప్రయాణికులను ఇతర గేట్ల నుంచి అనుమతించారు. రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, ఉద్యోగ్ భవన్, జన్‌పథ్, బారఖాంబారోడ్డు, లోక్ కల్యాణ్ మార్గ్, ఖాన్ మార్కెట్ స్టేషన్ల వద్ద ఆంక్షలు విధించారు.

## బీజేపీతో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!

ప్రధాని మోడీ ఇప్పుడు దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేత. పదేళ్ళ క్రితం ప్రధాని పదవిని అలంకరించిన నాటి నుంచి ఆయన అంతకంతకు శక్తివంతుడవుతున్నారు. ఇదే సమయంలో ఇంటా బయట ఆయనంటే గిట్టని నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగామారుతోంది. ఈ జాబితాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఒకప్పుడు తనను అరెస్ట్ చేస్తా అన్న చంద్రబాబును మోడీఅంత సులభంగా మరిచిపోరు. కానీ కొన్ని రాజకీయల లెక్క దృష్ట్యా 2014లో బాబుతో కలిసి మోడీ ఎన్నికలకు వెళ్లారు. నిజానికి అప్పుడే పక్కన పెట్టాలి. కానీ ఎందుకనో, ఎవరి ప్రోద్బలమో, వత్తిడో, మొత్తానికి కలిసి వెళ్లారు.



దాని నుంచి చంద్రబాబు బాగానే లాభపడ్డారు. ఆంధ్రలో కమలం పార్టీకి తనకంటూ పెద్దగా బలం లేదు. కానీ దానితో పొత్తున్న ప్రధాన పార్టీ గెలుపు అవకాశాలను అది మెరుగు పరుస్తుంది. 2014లో అదే జరిగింది. కానీ మోడీ వ్యవహార శైలి ఏమిటి అనేది తరువాత అర్థమైంది బాబుకు. దాంతో చంద్రబాబు, ఆయన రాజకీయ పార్ట్నర్ పవన్ కళ్యాణ్ భాజపా మీద విరుచుకుపడి బంధాన్ని తెంచుకున్నారు. ఐతే, వారు ఊహించని విధంగా 2019లో జగన్ సిఎమ్ అయ్యారు. మోడీ వద్దనుకంటే జగన్ వచ్చాడు. దాంతో పవన్ మళ్లీ బీజీపీతో భాయి భాయి అంటూ చేయి కలిపారు. బాబు కేసు మాత్రం అప్పటి నుంచి బీజేపీ వద్ద పెండింగ్‌లో ఉంది. చంద్రబాబును భాజపాకు మళ్లీ దగ్గరకు చేసేందుకే పవన్ చేయని ప్రయత్నం లేదు. కానీ, గడచిన నాలుగున్నర ఏళ్లలో బీజేపీ కేంద్ర నాయకత్వం -జగన్ మధ్య కెమిస్ట్రీ బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల బాబుతో కలిసే అవసరం బీజేపీకి ఏమాత్రం కనిపించలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారింది. జగన్‌కు గడ్డుపరిస్థితులు ఎదురయ్యే అవకాం కనిపిస్తోంది. అయితే గెలిచినా ఓడినా జగన్ కేసుల భయంతో మోడీకి దూరంగా వెళ్లరు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తారు. అందువల్ల జగన్ మోడీతోనే వుంటారు. కానీ మోడీ పవర్ లోకి రావడంతో కాస్త అటు ఇటు ఏమన్నా అయితే ఆ చాన్స్ కూడా తీసుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదు. బెంగాల్ లో మమత ను కాంగ్రెస్ తెగ్గొట్టారు. బీహార్ లో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఏపీ వంతు. చంద్రబాబు ప్రస్తుత కాంగ్రెస్ కూటమిలో లేరు. కానీ ఎన్నికల తరువాత ఏం జరుగుతుందో తెలియదు. అందుకే ముందే దగ్గరకు తీసే ఆలోచనలో బీజేపీ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తం మీద ఇన్నాళ్లూ మోడీని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం కేడర్ ఇప్పుడు దానికి మద్దతుగా నిలవక తప్పదు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారని, రాజధాని రైల్వే లైన్ కు వెయ్యి రూపాయలు ఇచ్చారని మండిపడిన నోటితోనే ఇప్పుడు ప్రజలను బీజేపీ కోసం ఓటు అడగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కలయిక ఇప్పుడు బాబుకు ఏ మేరకు మేలు చేస్తుంది అనేది ప్రశ్నార్థకమే!

# మద్యం మత్తు వదల్చాలి రేవంత్ సర్కారు!

**మద్యం మత్తులో యువత చిత్తవుతున్నది. చిన్న వయసులోనే భర్త దూరమైన వారెందరో! తాగు.. ఊగు... జోగు... సావు అన్నట్టు గత ప్రభుత్వ హయాంలో సాగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తదో! మద్యాన్ని ఎలా అరికడుతుందో వేచి చూడాల్సి ఉన్నది. మత్తు పదార్థాల వినియోగాన్ని పోనుపోను నిరుత్సాహపరుస్తూ, ఆరోగ్యభారతానికి బాటలు పరవడం పాలకుల విధ్యుక్తధర్మంగా 47వ రాజ్యాంగ అధికరణ నిర్దేశిస్తోంది.**




దాన్ని తుంగలో తొక్కుతూ ఊరూవాడా మద్యపుటేర్లను గత ప్రభుత్వం పారించింది. సర్కారీ విధానాలతో సామాజిక సంక్షోభం కమ్ముకుంటోంది. ఇంటి పెద్దల తాగుడు వ్యసనం. దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలను పేదరికంలోకి నెట్టి%ా% దరిద్రపు ఊబిలోకి నెట్టుకుపోతోంది. తండ్రుల హఠాన్మరణంతో కుటుంబ పోషణ భారాన్ని తలకెత్తుకుంటున్న పిల్లలు అనివార్యంగా దూరమవుతున్నారు. వారిలో అత్యధికులు క్రమేణా మత్తుకు బానిసలుగా బానిసలుగా మారి చదువులకు దూరమవుతున్నారు . పరిధులు దాటిన సురాసేవనంతో తీవ్ర అనారోగ్యం పాలై కట్టుకున్న భార్యలు, కడుపున పుట్టిన బిడ్డలను అనాథలుగా మిగిల్చి యుక్తవయసులోనే కన్నుమూస్తున్నారు. మద్యం కారణంగా ఇండియాలో సంవత్సరానికి 2.60 లక్షల ప్రాణాలు అర్ధాంతరంగా కడతేరిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2018లో ప్రకటించింది. ఆ మహమ్మారితో వచ్చే రోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు వంటివాటితో భారతదేశంలో ఏటా అయిదు లక్షల మందికి పైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధిభార (జీబీడీఆర్) నివేదిక లోగడ లెక్కకట్టింది. సమాజ శ్రేయస్సుకు హానికరమైన మద్యం క్రయవిక్రయాలు నూరుశాతం అర్హమైనవని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టంచేసింది. ఆ హితోక్తిని పెడచెవిన పెడుతూ ప్రత్యేక విధానాలు, సృజనాత్మక పద్ధతులతో ఆ అనైతిక వ్యాపారాన్ని జోరుగా ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు- సంక్షేమ రాజ్యభావనకు సమాధి కడుతున్నాయి.

దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న లిక్కర్లో 45 శాతం వాటా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలదేనని పలు అధ్యయనాలు స్పష్టీకరిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని పక్కన పెట్టి మరీ ప్రభుత్వాలు మద్యాదాయ మత్తులో జోగుతున్నాయి. 2018-19లో ఎక్సైజ్ రాబడులు రూపేణా జనావళి నుంచి రూ.1.50 లక్షల కోట్లను పిండుకున్న రాష్ట్రాలు, 2019-20లో అంతకు 16శాతానికి పైగా ఆర్జించాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరుడు యాభై వేల కోట్ల రూపాయల మేరకు మద్యం అమ్మకాలు పోటెత్తాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో గడచిన సుమారు 10 సంవత్సరాల మద్యపాన ప్రియులు వెచ్చించిన మొత్తం...2014-15. లో10.238,2015 -16. లో12.200 .2016-17 లో 14.092 .2 లో 2017-18 లో17.683. 2018-19. లో 20.447. 2019-20 లో22209.2020-21. లో26.404.2021-22 లో 30.783. 2022-23 .35.145.లో2023-24.15.346 దాదాపు అక్షరాలా రూ.2.04.547 లక్షల కోట్లు తెలంగాణ రాష్ట్రంలో ఇక నిరుడు మొదటి ఎనిమిది నెలల్లోనే ఏపీ సర్కారు మద్యం ద్వారా రూ.14 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని రాబట్టుకొన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. లిక్కర్ వినియోగం, అక్రమ రవాణాలను అరికట్టేందుకంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ధరలను తగ్గించిన దరిమిలా విక్రయాలు ఇరవై శాతం ఎగబాకినట్లు కథనాలు వెలుగు చూశాయి. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైబడిన స్త్రీ పురుషుల్లో 20 శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయ భారం ఇబ్బడిముబ్బడై, ఉత్పాదకత కోసుకుపోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో చిన్న వయసులోనే తోడును కోల్పోయి మహిళలు దిక్కులేనివారవుతున్నారు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడతున్నారు. గత కొన్నేండ్ల నుంచి చూస్తే లిక్కర్ మత్తులో, యాక్సిడెంట్లలోనే చాలా మందిమహిళల భర్తలు చనిపోయారు.

విడో పింఛన్ల లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం15.5లక్షల వితంతువులు ఉండగా... అందులో 1,06,641 మంది 35 ఏండ్లలోపు వాళ్లే ఉన్నారు. 40 ఏండ్లలోపు వాళ్లు 2.5 లక్షల మంది వరకు ఉన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతు పింఛన్లే ఎక్కువ ఇస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. లిక్కర్ను కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో గల్లీ గల్లీకి వైన్స్,బెల్ట్ షాపులు తెరిచి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ర ని మహిళలు ఆనాడు మండిపడ్డారు. తాగుడుకు బానిసై కొందరు.. మద్యం మత్తులో బండ్లు నడిపి యాక్సిండెట్ల పాలైఇంకొందరు చనిపోతున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 40 ఏండ్లలోపు పెండ్లయిన మగవాళ్ల మరణాలకు ప్రధాన కారణాలు లిక్కర్, యాక్సిడెంట్లు, సూసైడ్లు కనిపిస్తున్నాయి. 35% మంది తాగుడుకు బానిసై, ఇతర మత్తు పదార్థాలకు బానిసై చనిపోతుండగా... 45% మంది అనారోగ్య కారణాలు, ఆత్మహత్యలతో కన్నుమూస్తున్నారు. మరో 20% మంది రోడ్డు యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోతున్నారని క్రైం రికార్డ్స్ చెప్తున్నాయి. ఇందులో లిక్కర్ ను. యాక్సిడెంట్లను కంట్రోల్ చేయాల్సిన గత సర్కారు ఆ బాధ్యతను గాలికి వదిలేసింది. యాక్సిడెంట్ల కంట్రోలు పోలీసులు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితం కనిపించట్లేదు. రాష్ట్రంలో 2020లో 16,898 యాక్సిడెంట్లలో 6,033 మంది చనిపోతే, గతేడాది 19.248 యాక్సిడెంట్లలో 6,690 మంది కన్నుమూశారు. చనిపోతున్న వాళ్లలో 50 శాతానికి పైగా 20 నుంచి 40 ఏండ్ల మధ్య వయస్సున్న వాళ్లు ఉన్నారు. 50 నుంచి 60% యాక్సిడెంట్లకు డ్రంక్ అండ్ డ్రైవ్లో కా రణమని పోలీస్ ఇన్వెస్టిగేషన్లలో తేలుతున్నా గత సర్కారు మాత్రం లిక్కర్ కంట్రోల్కు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఆబ్కారీ శాఖకు ఏటా సేల్స్ టార్గెట్లు పెంచుతూ, ఖజానా నింపు కుంటున్నది.

బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో రోజుకు రూ.74 కోట్ల లిక్కర్ అమ్మితే 2021లో అది రూ.82 కోట్లకు చేరింది. లిక్కర్ ద్వారానే సర్కారు గతేడాది రూ.30 వేల కోట్లు సంపాదించింది. ఊరూరా బెల్టు షాపులను ప్రోత్సహిస్తుండ దంతో తాగుడుకి బానిసై రోడ్డు యాక్సిడెంట్లలో కొందరు, మత్తులో సూసైడ్స్ చేసుకొని కొందరు ప్రాణాలు వదులు తున్నారు. తాగుడు కారణంగా ఆర్థిక సమస్యలతో సూసైడ్ చేసుకునేవాళ్లు, లివర్ ఫెయిల్యూర్, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో కన్నుమూస్తున్న వాళ్లకూ లెక్కలేదు.

### కుటుంబ పోషణకు అష్టకష్టాలు

రాష్ట్రంలో ప్రస్తుతం సర్కారు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతు పింఛన్లే ఎక్కువ ఉంటున్నాయి. 12.05 లక్షల మందికి వృద్ధాప్య పింఛన్లు ఇస్తుండగా, 14.50 లక్షల మంది వితంతు పింఛన్లు తీసుకుంటున్నారు. వీరిలో 50 ఏండ్లలోపు వయస్సు ఉన్న విడోలు ఏకంగా 5 లక్షల 68 వేల 563 మంది ఉన్నారు. గతంలో కొత్తగా 1,59,482 మంది విడో పింఛన్ల కోసం అప్లయ్ చేసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడేండ్లుగా ఎవరికీ కొత్త పింఛన్లు ఇవ్వకపోవడంతో వీరంతా ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారు. ఇక చిన్న వయస్సులో భర్తలను కోల్పోయిన పేద వితంతు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంటోంది. ఎంత పనిచేసినా బట్ట, పొట్ట వరకే సరిపోతుండడంతో తమకంటూ ఓ గూడు ఏర్పాటు చేసుకోవడం. కష్టంగా మారింది. ఆ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం తీసుకున్న అప్లికేషన్లలో ప్రతి మండలం నుంచి కనీసం 500 నుంచి 1000 అప్లికేషన్లు విడోస్ నుంచే ఉంటున్నాయని ఆఫీసర్లు చెప్తున్నారు.

తమకు మగ దిక్కులేనందున ఫస్ట్ ప్రయారిటీ కింద డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పించాలని వారు రిక్వెస్ట్ చేసినా గత సర్కారు మాత్రం పట్టించుకోలేకపోయిందని నగ్న సత్యం. గత బి ఆర్ఎస్ ప్రభుత్వండీ అడిక్షన్ సెంటర్లు పెద్దతేమద్యానికి బానిసైన వారిని మామూలు స్థితికి తేవడానికి డీ అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్లలో ట్రీట్మెంట్ చేస్తారు. తీవ్రత మరీ ఎక్కువగా ఉంటే ఇన్పేషెంట్గా జాయిన్ చేసుకునిచికిత్స అందిస్తారు. కానీ, రాష్ట్రంలో డీ అడిక్షన్ సెంటర్ల వ్యవస్థ సరిగా లేదు. తెలంగాణ వ్యాప్తంగా రెండు రిహాబిలిటేషన్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. డ్రగ్స్, సిగరెట్లు, లిక్కర్ తదితర మత్తు పదార్థాలకు బానిసైన వారంతా ఈ సెంటర్లకే క్యూ కడుతున్నారు. ఇక జిల్లాల్లో అడిక్షన్ సెంటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం జిల్లాకో సెంటరైనా ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

ఇక కాంగ్రెస్ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ పైన తీసుకున్న కఠినమైన నిర్ణయాలను ప్రజలు అభినందిస్తున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు తెరిచి ఆదాయమే పరమావతిగా చూసుకున్న కేసీఆర్ సర్కారు .మహిళలు రెస్ట్ తీసుకోమని ఇంటికి పంపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ ఎత్తివేసి మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మకుండా నియంత్రంగా మద్యాన్ని అమలు చేయడం వల్ల ఆడపిల్లల బతుకులు బాగుపడతాయని ముఖ్యమంత్రి రేవంత్ మా బతుకులను సరి చేస్తారని... భరోసా ఇస్తారని మహిళలు కోరుకుంటున్నారు.



- మన్నారం నాగరాజు,
తెలంగాణలోక్ సత్తా పార్టీ,
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

# మైనార్టీల లక్ష్యంగా ప్రభుత్వాలే... రాజ్యాంగ ఉల్లంఘనలు

కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్థనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్టాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేతపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోం దని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు? పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్థకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం,




గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు.

ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!



# డిప్యూటీ మేయర్‌కు జన్మదిన వేడుకలు

**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కార్పొరేటర్లు నవీన్ రెడ్డి, అమర్ సింగ్, మహేష్, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, అంజి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం లేకుండా పూర్తి చేయాలి

**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ బుధవారం డివిజన్ పరిధిలోని రాజశేఖర్ కాలని, సాయిభవానినగర్ కాలనీల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న





అంతర్గత డ్రైనేజ్ పనులను పర్యవేక్షించారు.. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ ఎలిగొండయ్య, నాయకులు గోవిందచారి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ భూమిని కాపాడండి..

- బోడుప్పల్ రాచెరువు వద్ద సర్వే నంబర్ 262 లో 2 ఎకరాలు...
-ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్న బడా నాయకులు..
- ప్రభుత్వ బోర్డు తొలగించి అక్రమ నిర్మాణాలు..
- మేడ్చెల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి వినతిపత్రం అందజేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష కమిటీ నాయకులు...



**మేడిపల్లి : వెలుతురు**
మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ చెరువు కింద సర్వే నంబర్ 262 లో గల 2 ఎకరాలను ఒక స్థానిక నాయకుడు,కొందరు కలిసి సర్వే నంబర్ 262 కు బై నంబర్లు వేసి అధికారులను తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్లాట్స్ చేసి నిర్మాణాలు చేపట్టి కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ సొమ్ము కోళ్లగొడుతున్నారని, అక్రమంగా నిర్మణాలు చేపడుతూన్నారని, గతంలో ఈ స్థలం ప్రభుత్వానిది అని రెవెన్యూ అధికారులు పెట్టిన బోర్డులు తొలగించి అక్రమంగా నిర్మాణలు చేపడుతున్నారని వెంటనే సంబంధిత బాద్యులపై చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరుతున్నారు.

**వెలుతురు,మంచాల్ :**
మంచాల గ్రామం బీజేపీ సీనియర్ నాయకుడు వింజమూరి వెంకట్ రెడ్డి కుమారుడు మణికంఠ రెడ్డి వివాహం ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు , రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, లచ్చి రెడ్డి తదితరులు హాజరయ్యారు.









# జన్వాడలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ...

### ముగ్గురికి గాయాలు
### ఘటన స్థలాన్ని సందర్శించిన డిప్యూటీ అడిషనల్ డీసీపీ.
### బాధితులకు అండగా ఉంటాం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పామెన భీం భరత్

**శంకర్‌పల్లి ఫిబ్రవరి 14( వెలుతురు):**
శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో చర్చి ముందు సిసి రోడ్డు విషయమై రెండు వర్గాల మధ్య గొడవ పరస్పర దాడికి దారి తీసింది. వివరాల్లోకి వెళితే జన్వాడ గ్రామంలో హెచ్ఎండిఏ నుంచి విడుదలైన నిధులతో చర్చి ముందు రోడ్డు విషయంలో హిందూ, క్రిస్టియన్స్ వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో క్రిస్టియన్ వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయాలపాలు అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని ఎలాంటి ప్రాణాపాయ ప్రమాదం లేదు అని ఘటన జరిగిన స్థలాన్ని సందర్శించిన డిప్యూటీ అడిషనల్ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. విషయం తెలుసుకున్న దళిత సంఘాలు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ తదితరులు గ్రామాన్ని సందర్శించారు. పోలీసులు బుధవారం ఉదయం నుంచే 144 సెక్షన్ విధించడంతో



బయట నుంచి గ్రామంలోనికి ఎవరిని రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామిన భీమ్ భరత్ బాధితులతో మాట్లాడారు. జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు. బాధితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. శంకర్పల్లి గండిపేట రోడ్డుపై బాధితులు పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించారు. శంకర్పల్లి హైదరాబాద్ వైపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

అదే సమయంలో జన్వాడ గ్రామానికి కారులో వస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు జన్వాడ గేటు వద్ద అడ్డుకున్నారు. శాంతి భద్రతల దృష్ట్యా గ్రామానికి వెళ్లవద్దని పోలీసులు ఆయనకు తెలిపారు. ఆయన అక్కడే బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి, కాంగ్రెస్ గూండాలు దళితులపై విచక్షణారహితంగా దాడి చేశారని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులపై దాడి చేసిన





పట్టించుకోకపోవడంతో ఆ పార్టీని బొంద పెట్టడం జరిగిందని ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడిస్తే రాబోయే రోజుల్లో ఆ పార్టీకి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ వైస్ చైర్మన్ మెంబర్లు తదితరులు గ్రామాన్ని సందర్శించారు. జన్వాడ గ్రామంలో చర్చి పై దాడి జరిగిన సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు.


# మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అమానుషం...

### -లాంగ్ డ్రైవ్ కార్స్ యాజమాన్యంపై ఫిర్యాదు
### -అందులో పని చేసే సిబ్బందిని కిడ్నప్, దాడి..
### కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం : సీఐ గోవింద రెడ్డి

**మేడిపల్లి వెలుతురు:**
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అమానుషం, ఓ కంపెనీ యాజమాన్యం అదే సిబ్బంది మహిళలను, యువకులను బంధించి వారిపై దాడి చేసిన సంఘటన మేడ్చెల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి లో లాంగ్ డ్రైవ్ కార్స్ కంపనీకి చెందిన యాజమాన్యం అందులోనే పనిచేసే తమపై గత ఆదివారం సాయంత్రం కిడ్నప్ చేసి ఆఫీస్ లో బంధించి దారుణంగా దాడి చేసి హింసించారని, దాడి చేసిన వారు యజమాని కొప్పుల హరిదీప్ రెడ్డి, హెచ్ అర్. సాయి ప్రసన్న, అనూష, పూజ, మహేష్, రాజా, ముత్తు, వంశీ, సాయి, కుమార్, హలీం, హరిలు తమపై దాడి చేసారని, సోమ వారం సాయంత్రం మహిళలు, రాత్రి యువకులను నిందితులు బెదిరించి వదిలి పెట్టారని మేడిపల్లి పోలీసు స్టేషనకు చేరుకొని పిర్యాదు చేసామని బాధితులు బాధితులు రిషిత(19), మధుమిత (23), సాయి తరన్ (23), ఓబెదు (23), నితిన్ (23), యోగి (23) లు తెలిపారు. వెంటనే స్పందించలేదని అందులో ఓ గిరిజన మహిళా ఉండటంతో కుల సంఘ నాయకులు, బాధితుల



తల్లిదండ్రులు పోలీస్ స్టేషనకు చేరుకొని పోలీస్ స్టేషన్ ముందు బేటాయించి నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసారని, తక్షణమే తమకు న్యాయం చేసి నిందుతులను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బదితులు, కుల సంఘ నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేని పక్షంలో పెద్ద



ఎత్తున్న ఆందోళనకు దిగుతమని హెచ్చరించారు.

**సీఐ గోవింద రెడ్డి వివరణ:** ముందుగానే కేసు నమోదు చేశామని, తరవాత గిరిజన మహిళా పిర్యాదుతో ఎస్సీ, ఎస్టి కేసు కూడా నిందుతులపై నమోదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.





## అర్కతల గ్రామంలో అంగరంగ వైబావంగా

# గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**
నవాబుపేట్ మండలంలోని ఆర్కతల గ్రామంలో గ్రామంలో ఘనంగా గోనమ్మ పోచమ్మ ఉరడమ్మ సంగమ్మ గ్రామ దేవతల ప్రతిష్టపన సాధార్బగా గ్రామంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ సర్పంచ్ వడ్డే రాములు అదే విధంగా ఎంపీటీసీ తలారి యాదయ్య తెలియజేశారు. అలాగే గజా స్థాభం బోనాలు గ్రామంలొ పెద్దలు మా గ్రామ ఆడపడుచులు ప్రజలు అందరు కలిసి మెలిసి అంగరంగా వైబావంగా గ్రామంలో అమ్మవారి ఆశీర్వాదం అందరికీ ఉండాలని పేర్కొన్నారు గత నాలుగు రోజుల నుండి అర్కతల గ్రామంలో అంగరంగ జరుగుతున్నటువంటి ఈ మహొత్సవ కార్యక్రమంలో భాగంగా బోనాల జాతర అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి చిన్నారులు పెద్దలు యువకులు అక్కలు అమ్మలు అందరికీ మన గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలనిమహొత్స వాలను జరపడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వడ్డె రాములు పేర్కొన్నారు. మొదటి రోజు గణపతి పూజతో మొదలుపెట్టి రెండో రోజు గ్రామ పెద్దలు హెూమం తలపెట్టడం జరిగిందని పేర్కొన్నారు.

మూడవరోజు గజస్తంభన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా. నాలుగవ రోజు మన గ్రామంలో పెద్దలు యువకులు మన గ్రామ ఆడపడుచులు మహిళలంతా గొల్ల వీరుల విన్యాసాలు డోలు వాయిద్యాలతో ఒక పండగ వాతావరణం లాగా అందరూ కలిసిమెలిసి గ్రామంలో వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు మన గ్రామ ప్రజలు పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య బి బ్లాక్ అద్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి కొండల్ యాదవ్ ఎంపీటీసీ ఎక్బాల్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్ బందే గౌడ్ గోపాలకృష్ణ అశోక్ మహేందర్ వెంకటేశం సీనియర్ నాయకులు లింగంపల్లి కుమార్ లింగంపల్లి పాండు గ్రామ ఉప సర్పంచ్ సంగారెడ్డి ఎంపీటీసీ తలారి యాదయ్య పోలీస్ మల్లారెడ్డి ఇందూరుపాటి గోపాల్ రెడ్డి సిపిఐ తలారి దేవయ్య సీనియర్ నాయకులు మదికుంట వెంకటయ్య తలారి మొగులయ్య మాజీ ఎంపీటీసీ నర్సింలు తలారి మొగులయ్య వడ్డే వెంకటయ్య ఎం రాములు మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి తలారి శేఖర్ మండల యూత్



కాంగ్రెస్ అధ్యక్షులు, వై శేకర్ యాదవ్ బి వెంకటయ్య బి అంజయ్య టి.గోపాల్, బి మల్లయ్య వెంకట్ రెడ్డి మేనేపల్లి సురేష్ వడ్డే యాదయ్య, సింగపూర్ వెంకటరెడ్డి బ్రహ్మారెడ్డి టీశేఖర్ వైశకర్ యాదవ్ బాగయ్య రాములు వెంకటయ్య అంజయ్య గోపాల్ మల్లయ్య సురేష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగ సహదేవ్ కుమారుడి వివాహ వేడుకలు

**వివేక్ & వేద దంపతులను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత కునూరు సాయికుమార్ గౌడ్**

**రామన్నపేట, వెలుతురు న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన భోగ సహదేవ్ కుమారుడు వివేక్ & వేదల వివాహం ఎల్లగిరి క్రాస్ రోడ్డు కొయ్యలగూడెం లో జరిగిన వివాహం వేడుకకు ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను



ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోగ నాగార్జున, గోశిక వెంకటేశ్వర్లు, భోగ గణేష్, కూనురు నరేష్, భోగ సత్యనారాయణ, భోగ ఉపేందర్, పొట్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్‌లో ఘనంగా ప్రారంభమైన శ్రీ మార్కండేశ్వర జాతర

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేద్రంలో శ్రీ మార్కండేశ్వర జాతర బుధవారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 14 బుధవారం నుండి 17 శనివారం వరకు శ్రీ మార్కండేశ్వరస్వామి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని అలాగే ఈసారి సూరేపల్లి సుందరయ్య ధర్మపత్ని యాదమ్మ



దంపతులు నూతనంగా నిర్మించిన కళ్యాణమండపములో శ్రీ భావనారుషి భద్రావతి దేవి దేవతా మూర్తుల కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని ప్రతిరోజు యజ్ఞంలు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదము వినియోగం ఉంటాయని శ్రీ మార్కండేశ్వర దేవాలయ కమిటీ పేర్కొన్నది. ఈ కళ్యాణానికి గ్రామ ప్రజలు, భక్తులు సకుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భావనారుషి భద్రావతి దేవి దేవతామూర్తుల కళ్యాణమును కన్నులార తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ మార్కండేశ్వర దేవాలయ కమిటీ గ్రామ ప్రజలను కోరారు.

## గుండ్లపల్లిలో రైతు అనుమానస్పద మృతి



**వెలుతురు, గన్నేరువరం ఫిబ్రవరి 14:** మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన పంబాల కొమురయ్య (55) తన వ్యవసాయ పొలం దగ్గర అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉన్నాడు. అతని చేతుల పైన ముఖంపై కాలిన గాయాలు కనబడు తున్నాయి. స్థానికులు కరెంట్ షాక్ తో మృతి చెంది ఉంటాడని అనుకుంటున్న ప్పటికీ ఆయన పడిపోయిన స్థలంలో ఎలాంటి కరెంటు తీగలు లేకపోవడంతో రైతు మృతి పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 మెదక్ జిల్లా:** నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట మండలంలోశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదినం అయిన వసంత పంచమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు.. వేద పండితులు రాయల గారి మహేష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, శ్రీ సరస్వతి అష్టోత్తరం, గాయత్రి యజ్ఞం నిర్వహించారు... అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ అమ్మవారి ఫోటో తో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంజ



వీరప్ప మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిరంలో ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం ఐదో రోజు వసంత పంచమి పండుగను నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తామని అమ్మవారి కృపతో చిన్నారులకు మంచి జ్ఞానం లభించాలని అన్నారు.. వసంత పంచమి సందర్భంగా ఒకటవ తరగతి విద్యార్థిని చందన బృందం సరస్వతి అమ్మవారు వేషధారణలో చేసిన నృత్యం తోపాటు విద్యార్థులు పాడిన భక్తి గీతాలు అందరినీ అలరించాయి.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోణం విట్టల్, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, జంగం రాఘవులు, పల్లెబోయిన పున్నయ్య, కిష్టారెడ్డి, బుడాల సాయిలు, బోండ్ల ప్రకాశం, బండల శ్రావణ్, గంగారెడ్డి, గాండ్ల సంగమేశ్వర్, సీతారామరావు దేశ్పాండే, సతీష్ గౌడ్, ఎర్ర శ్రీహరి, సతీష్ , జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ సార్ , విద్యార్థిని తల్లిదండ్రులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కాలుకింద కంకర.. కళ్లల్లో దుమ్ము

**రహదారి పనుల జాప్యం.. ప్రజలకు శాపంగా మారింది.**

**మెడారం జాతరకు వేళయే జనానికి తప్పని తిప్పలు..**

**- నత్తనడకన సాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు.. ప్రజలకు నరకం చూపుతున్నాయి**

**సిద్దిపేట రురల్, వెలుతురు ఫిబ్రవరి14:** సిద్దిపేట నుండి హన్మకొండ జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో గత ఆరు నెలల క్రితం ఇక్కడ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. అయితే ఇప్పటికీ సవ్యంగా పూర్తి చేయట్లేదు. ఎప్పుడు ఏం చేస్తున్నారో ఎవరికీ అర్థం కావట్లేదు. దీనివల్ల వ్యాపారస్థులమంతా తీవ్రంగా నష్టపోయాం. ఒక క్రమపద్ధతిలో కాకుండా అక్కడక్కడా పనులు ప్రారంభించడంతో ప్రజలు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అవస్థలు పడుతున్నామని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు.

హైదరాబాద్ నుండి వాహణాల రద్దీ తీవ్రంగా పెరుగుతోంది. దీనికి తోడు మేడారం జాతర సందర్బంగా వివిద ప్రాంతాల వారు వరంగల్ మీదుగా మేడారం లక్నవరం రామప్పకి పర్యాటకుల తాకిడి పెరగడంతో కిలోమీటర్ల మేర వాహణాలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు మలుపులు ఎక్కువగా ఉండడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు డాంబర్ రోడ్డును తవ్విన కాంట్రాక్టర్లు దాని స్థానంలో కొత్త రోడ్డును నిర్మించడం మరిచి కంకర పరిచారు పలురకాల వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు ఈ కంకర పరిచిన రోడ్డుపై ద్విచక్ర వహనాలపై వెళ్లాలంటే అక్కడ వెలువడుతున్న దుమ్ముతో ఇబ్బందిగా మారుతుంది కొన్ని రోజుల్లోనే మేడారం జాతర జరగనుండగా ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి లక్షల మంది తరలి రానుండగా వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు ఈ విషయం పై స్థానిక అధికారులు కాంట్రాక్టర్‌లు వెంటనే ఇప్పటికైనా త్వరగా ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్న స్తానిక ప్రజలు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ మార్గం గుండా నిత్యం 20 గ్రామాల నుంచి ప్రజలు సిద్దిపేట వైపు వెల్తుంటారు వారి సమస్యలపై స్పందించి పనుల పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వాహనదారులు వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

## దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీ వికారాబాద్ జిల్లాలోని చీమలదరి గ్రామం..

**కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి చౌహాన్ అంబేద్కర్..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి(వెలుతురు న్యూస్):** భారతదేశంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికై తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి వికారాబాద్ జిల్లాకు మంచి పేరు సంపాదించిన చీమలదరి గ్రామాన్ని దేశ ప్రజలందరూ గుర్తించుకునేలా అభివృద్ధి చేసిన ఘనత చీమలదరి గ్రామ సర్పంచ్ నాసంపల్లి నరసింహారెడ్డి కి దక్కిందని కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి జోహార్ అంబేద్కర్ మంగళవారం వికారాబాద్ జిల్లాలోని గ్రామాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ కలెక్షన్లు ఇచ్చి ఉచిత వైఫై ఇచ్చి దేశ ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డిని ను ఆయన అభినందించాడు తెలంగాణ రాష్ట్రంలోని ఏ గ్రామంలో జరిగే అభివృద్ధి పనులు చీమలదరి గ్రామంలోని దర్శనమిస్తున్నారు అన్నారు గ్రమ సర్పంచ్ ని అభినందించారు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు సహకారంతో ఇంత పెద్ద గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది అన్నారు చీమల దరి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ విజయ్ కుమారి మండల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి బిఎస్ఎన్ఎల్ అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

**చీమలదరి మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి ఆరుదైన అవకాశం..**



తన గ్రామాన్ని దేశంలోనే ఆదర్శవంతమైనటువంటి గ్రామంగా తీర్చినటువంటి తాజా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి గారికి ఢిల్లీలో ప్రధానమంత్రి గారితో కలిసి కూర్చొని భోజనం చేసే అవకాశం లభించింది

వివరాలకు వెళితే...

గత సంవత్సరం 2023 రోజు భారతదేశంలో అత్యున్నతమైనటువంటి గ్రామపంచాయతీగా ఎన్నిక చేస్తూ ప్రధానమంత్రి సంసాత్ గ్రామ యోజన కింద ఢిల్లీలో అవార్డు లభించడం జరిగింది.

అప్పటినుంచి ఆ మారముల గ్రామాన్ని దేశంలో ఉన్నటువంటి మారుమూల రాష్ట్రాల నుంచి మరియు అంతర్జాతీయంగా కూడా డెలిగేట్స్ వచ్చి సందర్శించడం ప్రశంసించడం జరిగింది. తర్వాత రెండు రోజుల క్రితం కేంద్రంగా కమ్యూనికేషన్ల శాఖ మంత్రి ఏకంగా ఆ గ్రామాన్ని సందర్శించి దేశంలోనే అత్యున్నతమైనటువంటి డిజిటల్ గ్రామంగా గుర్తించడం జరిగింది. అందుకుగాను నర సింహారెడ్డి గారు చేసినటువంటి కృషిని అభినందిస్తూ నరసింహ రెడ్డి గారికి సంబంధించినటువంటి సమాచారాన్ని భారతదేశ ప్రధాన మంత్రికి చెప్పడం తర్వాత ప్రధానమంత్రి గారు సంతోషిస్తూ స్పందిస్తూ ఆ సర్పంచ్ని నా దగ్గరికి తీసుకురండి తనతో ఒక పూట భోజనం చేయాలను కుంటున్నాను అని తన ఆకాంక్షను తెలియజేసినాడు అట్టి విషయాన్ని కేంద్రం మంత్రిగారు నరసింహ రెడ్డి గారికి చెప్పగా వచ్చేవారం ప్రధానమంత్రి అబూదాబి నుంచి వచ్చిన తర్వాత ఢిల్లీలో ప్రధానమంత్రి తో కలిసి గ్రామ సమస్యల మీద గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలనేటటువంటి అంశం మీద భారతదేశంలో ఉన్నటువంటి గ్రామీణ అభివృద్ధి శాఖ లో నరసింహారెడ్డి గారి సేవల్ని వినియోగించుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రకారం తెలిసింది ఇట్టి విషయమై త్వరలో ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ పీఎంఓ నుంచి ఒక ప్రకటన వెలువడనుంది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టు సిగ్గుచేటు

**బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి14:** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నిన్న చేవెళ్ల నియోజకవర్గంలోని జన్వాడ గ్రామంలో మైనారిటీ దళితులపై ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి చేస్తే బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలిస్తున్న పోలీసులు. దానికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు.

మైనార్టీ దళితులపైన ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి చేస్తే ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయకుండా చోద్యం చేస్తున్న పోలీసులు. తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపాలి. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి లేని పక్షంలో ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి జిల్లా



ఇన్చార్జి రోమాల బాబు అసెంబ్లీ ఇన్చార్జి బక్రీ చెప్యాలాఅశోక్ అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అసెంబ్లీ కార్యదర్శి రంగదాం భాను ముంద్రాయి లింగం సుమన్ రాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట రురల్, వెలుతురు ఫిబ్రవరి14:** సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్మరియు సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారు సిద్దిపేట పట్టణం జిల్లా చిన్నకొడూర్ మండలం సికింద్లాపూర్ గ్రమంలో సర్పంచ్ జయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురభీ హాస్పిటల్ PRO పరుశరాములు గారు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు అలాగె హాస్పటల్లో గల వైద్య సేవలను కూడా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నునుగొప్పుల బాలయ్య సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వరరావు గారు, మరియు శేఖర్ మర్కెటింగ్ ఇంచార్జి చరణ్ సచిన్ రాకేష్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు మరియు





చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 320 పై చిలుకు ప్రజలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్త పరీక్షలు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హాస్పిటల్ కి రెఫెర్



చేయడం జరిగింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, స్త్రీల వైద్య నిపుణులు, కంటి సంబంధిత వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు.

సుమారు 15 మంది సీనియర్ డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ మార్కెటింగ్ మరియు సపోర్టింగ్ స్టాఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.







# జేఈఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులు

**భవిష్యత్తులో ఐ.ఐ.టీ.లో సీటు సాధించడమే తమ ప్రధాన లక్ష్యం**

**అకాడమిక్ ప్రణాళిక మరియు ప్రోత్సాహం వలన ఈ విజయం సాధ్యమైందని తెలిపిన విద్యార్థులు**

**జే.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులను సన్మానించి అధ్యాపకులు**

**జహీరాబాద్, 14 ఫిబ్రవరి, వెలుతురు :** జే ఈ ఈ మెయిన్స్ తొలి విడత ఉమ్మడి పరీక్ష ప్రవేశ పరీక్షలో అల్గోల్ లో గల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల విద్యార్థులు ఎల్.పవన్ కిరణ్ (హాల్ టికెట్ నెంబర్-TL01038282) మరియు టి. జస్వంత్ ( హాల్ టికెట్ నెంబర్ TL 01079188) అర్హత సాధించి విజయకేతనం వేశారు అని ప్రిన్సిపాల్స్ జే. రాములు మరియు కె.ఎస్. జమీల్ ఒక ప్రకటనలో తెలిపారు. అంకితభావం గల అధ్యాపకులు మరియు నిష్ణాతులైన పూణేకు చెందిన ఏడీసిఐ ఎన్డీఏ (NDA) అధ్యాపక బృందం ప్రోత్సా హంతోనే ఈ విజయం సాధ్యమైందని విద్యార్థులు పేర్కొన్నారు. అంతే కాకుండా టిమ్రీస్ (TMREIS ) యొక్క పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక మరియు ప్రోత్సాహం వలన ఈ విజయం సాధ్యమైందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని తెలిపారు. భవిష్యత్తులో ఐ.ఐ.టీ. లో సీటు సాధించడమే తమ ప్రధాన లక్ష్యం అని విద్యార్థులు ఆశాభావాన్నీ వ్యక్త పరిచారు. జే.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులను సన్మానించి అధ్యాపకులు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోఆర్డినేటర్ నాగార్జున, ఇబ్రహీం, అజ్ర అంజుమ్, భవానీ, శ్రీనివాస్, నసీర్, సిద్ధప్ప, వార్డెన్ సమియుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్, పిడి మాజీద్, స్టాఫ్ నర్స్ ఇమ్రాన్, ఆఫీస్ సబార్డినేట్ మునజ్జీర్, బోధన , బోధనేతర సిబ్బంది, నీట్ మరియు ఎన్డీఏ విద్యార్థులు పాల్గొన్నారు.




## సల్లారం బాలమ్మ జ్ఞాపకార్థం బెంచీల ఏర్పాటు

**నంగునూరు మండలం, వెలుతురు ఫిబ్రవరి 14:** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి కాలనీలోని సంగం ఆవరణలో కీర్తిశేషులు సల్లారం బాలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చల్లారం పద్మారెడ్డి చల్లారం సుధాకర్ రెడ్డి రెండు బెంచీలు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి సభ్యులు దామోదర్ రెడ్డి భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎంగలి ప్రసాద్




**వెలుతురు హైదరాబాద్ 14 ఫిబ్రవరి 2024:** రంగారెడ్డి జిల్లా అమంగల్ గ్రామానికి చెందిన ఎంగలి ప్రసాద్ ను ఐ ఎన్ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నేడు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని ఎంగలి ప్రసాద్ అన్నారు. చేనేత కార్మిక కుటుంబం నుండి వచ్చిన నన్ను రాష్ట్ర కమిటీ గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలిపారు. గత పదిహేను సంవత్సరాలుగా అనేక మంది కార్మికులను రక్షించటంతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలతో ప్రజలతో మమేకం అవ్వటంలో ప్రధాన పాత్ర పోషించిన అనుభవంతో పాటు కాంగ్రెస్ పార్టీ గెలుపు లో తనవంతు పాత్ర పోషించటం కూడా ఇప్పుడు నాకు కలిసి వచ్చే అంశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్, జాయింట్ సెక్రటరీ పి కుషాల్ కుమార్ మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ బిజినా పల్లి మండల మాజీ అధ్యక్షులు మ్యాతరి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ స్పాన్సర్ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**ముత్తంగి గ్రామం వెలుతురు ఫిబ్రవరి 14:** సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం గ్రామంలో ఈనెల ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ స్పాన్సర్ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి



కాట శ్రీనివాస్ గౌడ్ గారు. బుధవారం రోజున ముత్తంగి గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముక్తార్ జానీ, సెక్రటరీ అనంతరెడ్డి, ఎల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, విఠల్, ఎంపిటిసి గోపాల్, సందీప్ యాదవ్, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్, వెలుతురు, ఫిబ్రవరి 14:** బుధవారం రోజున సంజయ్ గాంధీ నగర్ కాలనీలో నీ ఓల్డ్ పెన్షన్ ఆఫీస్ వద్ద 23 లక్షలతో సీసీ రోడ్ పనిని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు గోపీనాథ్ రెడ్డి, శైలేష్, అశ్విన్ కుమార్ మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, జాకీ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాంట్రాక్టర్కు కింద ఉన్న మంచినీటి పైపు గాని డ్రైనేజీ పైపు గాని డామేజ్ చేయకుండా పనిచేయాలని కోరారు.

## 43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

**186 మంది విదేశీయులపైనా బహిష్కరణ వేటు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు. "బాయ్‌కాట్ మాల్దీవులు" హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. ఈ వివాదంతో మాల్దీవ్స్ పర్యాటక ఇండస్ట్రీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది.ఇదిలా ఉంటే, మరోసారి మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరిని కనబరిచింది. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే పేరుతో 43 మంది భారతీయులతో సహా 12 వేర్వేరు దేశాలకు చెందిన 186 మంది విదేశీయులను బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు. అయితే, వారి బహిష్కరణ తేదీ ఇంకా తెలియరాలేదు. బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న విదేశీయులు అక్రమంగా దేశంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను మూసేసే ప్రయత్నాలను చేపట్టామని మాల్దీవుల హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నమోదిత యజమానికి బదులుగా విదేశీయలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. 186 మంది విదేశీయులను బహిష్కరించినట్లు మాల్దీవుల ఇమ్మిగ్రేషన్ కంట్రోలర్ షమాన్ వహీద్ తెలిపారు. అయితే, చైనా నుంచి ఒక్క వ్యక్తి కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే, ముయిజ్జూ మాల్దీవుల్లో ఉన్న భారత సైనికులు వెళ్లాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధారణంగా మాల్దీవులకు ఎన్నికైన ఏ అధ్యక్షుడైనే ముందుగా భారత్‌ని సందర్శిస్తుంటారు. అయితే, ఈ సారి ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లారు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 14:**

**తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ త్యోపా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మన్యబోయిన కృష్ణ యాదవ్ మరియు చోళ ఓం ప్రకాష్ యాదవ్ బుధ వారం రోజున ఏం.అనిల్ కుమార్ యాదవ్ గారికి పెద్దల సభ అయిన రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా ప్రకటించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అలాగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారికి త్యోపా తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ముఖ్యమంత్రి గారికి రాష్ట్రంలో ఉన్న యాదవ అందరూ రుణపడి ఉంటారని కృష్ణ యాదవ్ గారు తెలియజేశారు.**

# తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

## రాజ్యసభకు రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాలలో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ వంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నామినేషన్లను ధృవీకరించింది. రాజస్థాన్ నుండి సోనియా గాంధీ, బీహార్ నుండి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హందోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.

ప్రముఖ రాజకీయ నాయకురాలు, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు



ఈ నామినేషన్లు వచ్చాయి. 2018లో బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అఖిలేష్ ప్రసాద్ సింగ్, ప్రస్తుతం డిసెంబర్ 5, 2022 నుంచి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.మహారాష్ట్ర ప్రభుత్వంలో సామాజిక న్యాయ శాఖ మాజీ మంత్రి చంద్రకాంత్ హందోరే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు.అదనంగా, కాంగ్రెస్ కర్ణాటక నుండి అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్‌లను నామినేట్ చేసింది. మధ్యప్రదేశ్ నుండి అశోక్ సింగ్, తెలంగాణ నుండి రేణుకా చౌదరి, M అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారయ్యాయి.. నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు ఫిబ్రవరి 15, ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 27న వెల్లడికానున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు గడువు విధించింది ఎన్నికల సంఘం.. ప్రస్తుత రాజ్యసభ ఎంపీల పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది.

**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 14:** భారతీయ జనతా పార్టీ మునుగోడు ప్రబారిగా ఎన్నికైన విజయ రావు గారికి చౌటుప్పల్ కు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బు బుచ్చయ్య సన్మానం చేసిన సందర్భంగా ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కానుగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# జైపూర్‌లో రాజ్యసభకు సోనియా నామినేషన్

**జైపూర్,ఫిబ్రవరి14(వెలుతురు):** కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. రాజస్థాన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆమె జైపూర్‌లో నామినేషన్ దాఖలు చేశారు. సోనియా వెంట రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ), మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ ఉన్నారు. రాజస్థాన్‌లో 10 రాజ్యసభ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో తమ బలాబలాల ప్రాతిపదికన అధికార బీజేపీకి రెండు, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఒక సీటు దక్కనుంది. బీజేపీ అభ్యర్థులుగా మాజీ మంత్రి చున్నిలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్‌లను ఎంపిక చేసింది. రాష్ట్ర అసెంబ్లీలో 200 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి 115, కాంగ్రెస్‌కు 70 సీట్లు ఉన్నాయి. పోటీ జరిగినప్పుడు ఒక రాజ్యసభ సీటును గెలుచుకోవడానికి కనీసం 67 ఓట్లు అవసరం. కాగా సోనియా.. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 1998-2022 మధ్య దాదాపు 22 సంవత్సరాలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి ఐదుసార్లు లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు.



దీంతో ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాయ్‌బరేలీ నుంచి ఈసారి ప్రియాంకాగాంధీ పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేదు. అయితే ఈసారి ఆ స్థానం నుంచి సోనియా తప్పుకోవడం వల్ల ప్రియాంకకు లైన్‌క్లియర్ అయినట్టుగా తెలుస్తోంది. రాయ్‌బరేలీ కాంగ్రెస్‌కు కంచుకోటలాంటిది. దీంతో ప్రియాంక ఇక్కడ ఈజీగా గెలిచే అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్‌కు విభాకర్ శాస్త్రి గుడ్‌బై

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి14(వెలుతురు):** సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ముఖ్య నేతలు పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ఇండియా కూటమి బలహీన పడుతున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కూడా వెళ్లిపోవడం పార్టీని కలవరపెడుతోంది. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చవాన్ ఇటీవల కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరి రాజ్యసభ సీటు సంపాదించుకున్నారు. అదే బాటలో మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి కూడా చేరారు. తాజాగా ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో తెలియజేశారు. కాంగ్రెస్‌కు రాజీనామా అనంతరం విభాకర్ శాస్త్రి బీజేపీలో చేరారు. ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశానికి తవంతు కృషి చేస్తానని విభాకర్ తెలిపారు.

### బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో

# కలిసి పనిచేయలేదు..!

### బీఆర్ఎస్‌తో కలిసి పని చేయమని కాంగ్రెస్ చెప్పగలరా?

### అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అయితే.. అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు. చేయదు కూడా అని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేశాయా, భవిష్యత్ లోనూ పని చేస్తాయి. కలిసి పని చేయమని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని, గతంలో పీసీసీ అధ్యక్షులుగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారన్నారు. సీఎం తో పాటు, మేడిగడ్డ పర్యటన పిక్నిక్ వెళ్ళి లంచ్ చేసి వచ్చారని, కాళేశ్వరం పర్యటన గతంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి పర్యటించారన్నారు మహేశ్వర్ రెడ్డి. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ పరిశీలించి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం కోరితే..48 గంటల్లో కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు మహేశ్వర్ రెడ్డి.అంతేకాకుండా.. దమ్ముంటే



రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలన్నారు మహేశ్వర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ? అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు మహేశ్వర్ రెడ్డి. ప్రజల మభ్యపెట్టే మోసపూరిత బడ్జెట్ అని, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారన్నారు.



టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

# ఒక్కరోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణం

**హైదరాబాద్, ఫిబ్రవరి14 (వెలుతురు):** టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి.

ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

### చెక్ బౌన్స్ కేసులో

# కీలక తీర్పు

### బండ్ల గణేష్‌కు ఏడాది జైలు శిక్ష

**ఒంగోలు,ఫిబ్రవరి14(వెలుతురు):** చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించింది. ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో చెక్ బౌన్స్ కేసు విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనల తర్వాత న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించారు. రూ. 95 లక్షల జరిమానా కూడా విధించారు. కోర్టులో విచారణకు బండ్ల గణేష్ స్వయంగా హాజరయ్యారు. తీర్పుపై అప్పీలు చేసుకునేందుకు న్యాయస్థానం నెలరోజుల గడువు కూడా ఇచ్చింది. ముప్పాళ్ల గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద 2019లో బండ్ల గణేష్ రూ. 95 లక్షలు తీసుకున్నారు. సదరు వ్యక్తికి పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ పేరుతో బండ్ల గణేష్ చెక్కు ఇచ్చారు. అయితే ఈ చెక్ బౌన్స్ అయ్యింది. ఈ నేపథ్యంలో జెట్టి వెంకటేశ్వర్లు .. బండ్ల గణేష్ పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కోర్టును ఆశ్రయించారు. ఈ చెక్ బౌన్స్ కేసుపై ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ చేపట్టారు.



### భారతీయ కుటుంబం

# అనుమానాస్పద మృతి

**శాన్‌మాంటియో,ఫిబ్రవరి14(వెలుతురు):** అమెరికాలో ఓ భారతీయ జంట, వారి కవల పిల్లలు అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. శాన్‌మాంటియోలో మంగళవారం ఈ విషాదం చోటుచేసుకుంది. మృతి చెందిన దంపతులను ఆనంద్ సుజిత్ హెన్రీ(42), అలైస్ బెంజైగర్ ఉరఫ్ ప్రియాంక (40), వారి కవల పిల్లలు నోవా, నాథన్(4)గా గుర్తించారు. ఆనంద్ కుటుంబానిది కేరళలోని కొల్లం కాగా కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. విగతజీవులైన ఆనంద్ ఇద్దరు కొడుకులను వారి బెడ్‌రూంలో, ఆనంద్, ఆయన భార్య మృతదేహాలను బాత్రూంలో గుర్తించారు. భార్యాభర్తల శరీరాలపై తుపాకీ తూటాల గాయాలు ఉన్నాయి. 9 ఎంఎం పిస్టల్ సాయంతో వారు ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మరణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు అనంతరమే హత్యా? ఆత్మహత్యా? అనేది తేలుతుందని పోలీసులు వెల్లడించారు. 911 కాల్ స్వీకరించిన పోలీసులకు అనంతర తనిఖీలతో ఈ దుర్ఘటన వెలుగులోకి వచ్చింది. ఆనంద్ ఇటీవలే తన ఐటీ కొలువుకు గుడ్ బై చెప్పినట్టు తెలుస్తోంది. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగినట్టు పోలీసులకు గతంలో అందిన ఫోన్ కాల్స్ వెల్లడిస్తున్నాయి.

# ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం

### రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో రైతులు నిరసనలు దిగారు. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం ప్రకటించారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దు ప్రాంతానికి రైతులు చేరుకున్నారు. రాత్రంతా రహదారులపైనే ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తగ్గేదిలేదంటున్నారు. బుధవారం రాజధానిలోకి ఎంటర్ అవుతామని రైతు నేతలు స్పష్టంచేశారు. ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న వారికి మద్దతుగా భారీగా రైతులు వస్తారని వార్తల నేపథ్యంలో పోలీసులు బందోబస్తును మరింత పటిష్టం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు గ్రామాల వైపు హెవీ వెహికల్స్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రోడ్డుపై కందకాలు తవ్వి వాహనాలను నిలువరిస్తున్నారు. మరోవైపు ఢిల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. హస్తినలో ఆంక్షలతో సాధారణ జనం ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతుల



ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. వారి డిమాండ్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని రైతులను కోరారు. మరోవైపు రైతు సంఘాల నేతలను చర్చలకు కేంద్రం ఆహ్వానించింది. వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల నిరసనలపై రియాక్ట్ అయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయని.. వాళ్లు నేరస్థులు కాదన్నారు. అన్నదాతలతో చర్చలు జరపాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. 'ఢిల్లీ చలో' కార్యక్రమానికి సపోర్ట్ చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చింది. రాహుల్ గాంధీ ఢిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

### పీచు మిఠాయిపై

# నిషేధం..!

### షాపులను సీజ్ చేయాలని పుదుచ్చేరి గవర్నర్ ఆదేశం!

**పుదుచ్చేరి,ఫిబ్రవరి14(వెలుతురు):** పీచు మిఠాయిని ఇంగ్లిష్‌లో కాటన్ క్యాండీ అని పిలుస్తారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ దీన్ని ఇష్టంగా తింటారు. అయితే కాటన్ క్యాండీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందని తాజా అధ్యయనాల్లో వెలుగులోకి వచ్చింది. తాజాగా పుదుచ్చేరి ప్రభుత్వం దీనిపై నిషేధం విధించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అసలింతకీ పీచు మిఠాయి తింటే కలిగే అనర్థాలు ఏమిటీ? ఓ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏకంగా బ్యాన్ చేసిందంటే అసలేం జరిగి ఉంటుంది? ఆ విషయాలు మీ కోసం.. కాటన్ క్యాండీని వివిధ ప్రాంతాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తుంటారు. దీనికి ఫెయిరీ ఫ్లాస్', 'బుద్ధి కే బాల్' అనే పేర్లు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో దీన్ని పీచు మిఠాయి అంటారు. కాటన్ క్యాండీ అనేది ఒకరకమైన చక్కెరతో తయారు చేస్తారు. ఇది షుగర్ సిరప్ నుండి తయారవుతుంది. మిషన్‌లో ఒక చిన్న రంధ్రం ద్వారా పోగులు పోగులుగా బయటకు వస్తుంది. వీటిని ఒక కర్రపై సేకరించి వివిధ ఆకృతుల్లో కాటన్ క్యాండీ అందిస్తారు. వివిధ రంగులలో తయారు చేసే ఈ పీచు మిఠాయి దూది పింజలా, రుచికి తియ్యగా ఉంటుంది.అయితే కొందరు వ్యాపారులు లాభాలకు ఆశపడి కాటన్ క్యాండీని అత్యంత విషపూరిత రసాయనాలతో తయారు చేస్తున్నారు. పుదుచ్చేరిలో అనేక దుకాణాలు 'రోడమైన్ బి' అనే విషపూరితమైన రసాయనాలతో ఈ మిఠాయిని తయారు చేస్తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు కాటన్ క్యాండీ శాంపిల్స్‌లో రోడమైన్-బి అనే విష పదార్థం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వీటిని విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని పుదుచ్చేరి అధికారులను ఇటీవల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించారు. ఈ క్రమంలో కొన్ని షాపులకు సీల్ వేశారు. కాటన్ క్యాండీ నమూనాల్లో విషపూరితమైన పదార్థాలు కనిపించిన షాపులన్నింటినీ సీజ్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను



ఆదేశించారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ప్రకారం..అనేది రసాయన సమ్మేళనం. దీనిని వివిధ రంగుల్లో వినియోగిస్తారు. దీనిని ఆహారం ద్వారా తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయం కూడా దెబ్బతింటుంది. దీని అధిక వినియోగం విషంతో సమానం. అలాగే అధిక చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. ఇది హైపర్యాక్టివిటీకి దారి తీస్తుంది. ఇది పిల్లలలో మూడ్ స్వింగ్‌లకు దారి తీస్తుంది. అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. అంతేకాకుండా దీనిలోని తీపి దంతాల ఆరోగ్యంపై హానికరమైన ప్రభావం చూపుతుంది. దీనిలో ఉపయోగించే కృత్రిమ రంగులు పిల్లలలో అలెర్జీలకు కారణమవుతాయి. చర్మంపై దద్దుర్లు, జీర్ణశయాంతర, శ్వాస సమస్యలు తలెత్తుతాయి.

### ఒడిశా బరిలో

# అశ్వినీ వైష్ణవ్

### బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల

### ఐదుగురు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** రాజ్యసభ ఎన్నికలపై బీజేపీ కసరత్తు చేస్తోంది. ఆ పార్టీ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒడిశా నుంచి బరిలోకి దిగనున్నారు. మరో కేంద్రమంత్రి ఎల్. మురుగన్ మధ్యప్రదేశ్ నుంచి పోటీ చేయనున్నారు. అశ్వినీ వైష్ణవ్, ఎల్. మురుగన్ రెండోసారి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. అశ్వినీ వైష్ణవ్‌కు ఒడిశాలో అధికార పార్టీ బిజూ జనతాదళ్ సపోర్టు చేస్తోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో 5 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.



అందులో 4 బీజేపీకే దక్కే ఛాన్స్ ఉంది. ఒక స్థానంలో కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా. మధ్య ప్రదేశ్ లో బీజేపీ అభ్యర్థులుగా మరుగన్ తోపాటు ఉమేశ్ నాథ్ మహరాజ్, మాయ మరోలియా, బన్సీలాల్ గుర్జార్ ను ప్రకటించారు. రాజస్థాన్‌లో 2 స్థానాలకు బీజేపీ పోటీ చేస్తోంది. మాజీ మంత్రి చున్నీలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్ రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ పీఎం మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగుస్తుంది.



## తెలంగాణలో వీధి కుక్కల
# స్వైర విహారం
### ఒకే రోజే 29 మందిపై దాడి

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నారు. కనిపించిన వాళ్లపై దాడి చేస్తున్నాయి. పిక్కలు పట్టేస్తూ.. గజగజా వణికిస్తున్నాయి. ఒక్క రోజులోనే.. ఏకంగా 29 మందిపై దాడికి పాల్పడడం కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో 14 మందిపై ఒకే కుక్క దాడి చేసింది. బాసరలో ఏకంగా 15 మంది కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుక్క కాటుకు గురి అయినవారిలో కొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి స్వల్పంగా గాయాలయ్యాయి. అందరి పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. మంగళవారం రాజేంద్ర నగర్ పరిధిలోని పోచమ్మ ఆలయం దగ్గర చాయ్ అమ్ముకుంటున్న రమేష్(35)తో పాటు అక్కడే ఆడుకుంటున్న కౌశిక్ కుమార్(4)పై పిచ్చి కుక్క దాడి చేసింది. స్థానికులు తరమటంతో.. అక్కడి నుంచి నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(నార్మ్) మెయిన్ గేటు దగ్గరికి వెళ్లింది. అక్కడ విధులు నిర్వహిస్తోన్న సెక్యూరిటీ సిబ్బందిని కరిచింది. మళ్లీ అదే కుక్క అక్కడి నుంచి వెళ్లగొట్టటంతో.. మళ్లీ పోచమ్మ దేవాలయం వీధిలోకి వచ్చింది. ఆ దారి వెంట వెళ్తున్న ఎస్కే సింగ్, రామకృష్ణ, శరత్ కుమార్, రమేశ్, చెన్నయ్య, మల్లిక, ఆండాలు, నరేందర్, రాజ్‌వీర్, యాదగిరి, రంగన్న, జాకీర్, కౌశిక్ కుమార్, రాజును కరిచింది. వీళ్లందరికీ.. రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. వసంత పంచమి సందర్భంగా బాసరకు ఓవైపు భక్తులు పోటెత్తారు. మరోవైపు వారిపై కుక్కలు రెచ్చిపోయాయి. కనిపించిన వారిపై దాడి చేస్తూ రక్తం కళ్ల చూశాయి. మంగళవారం అర్ధరాత్రి పూట ఓ లాడ్జ్ దగ్గర ఉన్న నలుగురిని కుక్కలు కరిచాయి. ఆ తర్వాత మరో 11 మందిపై దాడి చేశారు. క్షతగాత్రులందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏకంగా 15 మందిని కుక్కలు కరవటంతో భక్తులంతా వణికిపోతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే...
# మా గొంతు నొక్కుతోంది
### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం- అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారు
### సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే పల్లా ఫైర్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తమ గొంతు నొక్కుతోంది అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను కూడా శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేశాను. అసెంబ్లీ సమావేశం నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు మాట్లాడవద్దనే నిబంధన ఏదీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే మా గొంతు నొక్కుతోంది. సీఎం రేవంత్ ఎన్ని రోజులైనా మాట్లాడండి అవకాశం ఇస్తామన్నారు. మేము మాట్లాడితే తట్టుకోలేక పోతున్నారు. సీఎం చెప్పేదొకటి చేసేదొకటి. అసెంబ్లీ ఆవరణ సభ్యుల హక్కు.. నియంత్రణ ఎలా పెడతారు. ఇలాంటి వాటిని తట్టుకుంటాం.. పోరాడతాం అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ ఎమ్మెల్యే, దళిత నాయకుడు కడియం శ్రీహరిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన అనుచిత భాషను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కడియం సీనియర్ ఎమ్మెల్యే.. ఆయన ఎక్కడా బడ్జెట్‌కు సంబంధం లేని విషయాలు మాట్లాడలేదన్నారు. సీఎం రేవంత్ ఇష్టమొచ్చిన భాష మాట్లాడుతూ దాన్ని తెలంగాణ భాషగా చెప్పుకుంటున్నాడు. తెలంగాణ భాషను సీఎం అవమానపరుస్తున్నారు అని మండిపడ్డారు. సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనకు తెలంగాణకు ఏం సంబంధం..? అని ప్రశ్నించారు. అక్కడ కేసీఆర్ హయాంలో ప్రతిపాదించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలి. రెండు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించింది. అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారు.. మా గొంతు నొక్కుతున్నారు అని పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

## బాసర పుణ్యక్షేత్రంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**బాసర,ఫిబ్రవరి14(వెలుతురు):** బాసర పుణ్యక్షేత్రంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం వేకువ జామునే శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకుని భక్తులు అర్ధరాత్రి నుంచే క్యూలైన్‌లలో నిలబడి ఉన్నారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచే అక్షర శ్రీకార పూజలు మొదలయ్యాయి. కాగా, భక్తుల రద్దీ నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది.

## నేను మంత్రి అవుతానో లేదో..
# మీరు మాత్రం ఈ జన్మలో కాలేరు
### కడియంపై రాజగోపాల్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** భారాస నేతలు ప్రతిపక్షంలోకి వచ్చినా వారి బుద్ధి మారలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివిమర్శించారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. బలహీనవర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుంటే కూర్చో అంటూ భారాస ఎమ్మెల్యే కేటీఆర్



వ్యాఖ్యానించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారో ఇప్పుడూ అలాగే చేస్తున్నారని.. ఆయనకు ఎంత అహంకారమని ధ్వజమెత్తారు.మంత్రి పదవి విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలపైనా రాజగోపాల్‌రెడ్డి మండిపడ్డారు. దానిపై సీఎం, తమ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. "ఉద్యమకారుడు తాటికొండ రాజయ్యను కడియం శ్రీహరి రెండుసార్లు మోసం చేశారు. ఉపముఖ్యమంత్రి పదవిలో ఉండగా అవమానకర రీతిలో తొలగించేలా చేసి ఆ పదవిలోకి వెళ్లారు. ఏనాడూ తెలంగాణ కోసం కడియం మాట్లాడలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజయ్యను తప్పించి టికెట్ తెచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా ప్రభుత్వం రాకపోయేసరికి ఆయన అసహనంతో మాట్లాడుతున్నారు. నేను మంత్రినవుతానో.. లేదో.. తెలియదు. భారాసలో ఉండగా మీరు మాత్రం ఈ జన్మలో మంత్రి కాలేరు" అని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# అబుదాబీలో తొలిహిందూ దేవాలయం
### ప్రారంభించిన ప్రధాని మోదీ



**అబుదాబీ,ఫిబ్రవరి14(వెలుతురు):** భారత ప్రధాని నరేంద్ర మోదీ అబుదాబీలో పర్యటిస్తున్నారు. అక్కడి బోచాసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ సొసైటీ నిర్మించిన సువిశాలమైన తొలి హిందూ దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ అబుదాబీలో తొలి దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ దేవాలయాన్ని 27 ఎకరాల స్థలంలో నిర్మించారు. అరబ్ దేశాల్లో ఇదే అతిపెద్ద ఆలయం కావడం విశేషం. ఇది అబుదాబిలోని మొట్టమొదటి రాతితో నిర్మించిన హిందూ దేవాలయంగా ప్రసిద్ధి పొందింది. 27 ఎకరాల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. హిందూ ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా ఆలయాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు నరేంద్ర మోదీ యూఏఈ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతలను తెలుసుకుందాం. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఏడు దేశాల కలయికతో అరబ్ ఎమిరేట్స్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనిని ప్రతిబింబించేలా ఆలయంలో ఏడు గోపురాలను నిర్మించారు. అబుదాబి-దుబాయ్ హైవే సమీపంలో 55 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం పశ్చిమాసియాలోనే అతి పెద్దది. ఈ ఆలయాన్ని 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు, 180 అడుగుల వెడల్పుతో డైనమిక్స్‌లో నిర్మించారు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాయిని ఆలయ నిర్మాణానికి ఉపయోగించారు. ఇటాలియన్ మార్బుల్ బయటి నిర్మాణం కోసం ఉపయోగించబడింది. వేల మంది శిల్పులు, కార్మికులు ఆలయ నిర్మాణంలో భాగమయ్యేందుకు మూడేళ్లపాటు శ్రమించారు. ఆలయం వద్ద 402 పాలరాతి స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రతి స్తంభంపై దేవతల శిల్పాలు, నెమళ్లు, ఏనుగులు, ఒంటెలు, సూర్యచంద్రులు, సంగీత వాయిద్యాలు ఉన్నాయి. ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.700 కోట్లు వెచ్చించారు. రాజస్థాన్ మరియు గుజరాత్ నుండి దాదాపు 2,000 మంది ఈ ప్రాజెక్ట్‌లో పనిచేశారు.

ఆలయ నిర్మాణంలో అయోధ్య ఉక్కులాగా కాంక్రీటు, సిమెంట్‌ను ఉపయోగించలేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, రాళ్లను అనుసంధానించారు. భారతదేశంలో 25,000 కంటే ఎక్కువ విడిభాగాలను సిద్ధం చేశారు. విడిభాగాలను యూఏఈలో అసెంబుల్ చేసి నిర్మాణానికి వినియోగించారు. ఆలయ ప్రాంగణంలో 5,000 మంది కూర్చునే విధంగా రెండు కమ్యూనిటీ హాళ్లను నిర్మించారు. భక్తుల బస కోసం మరో భవనాన్ని నిర్మించారు. ఇది అరేబియా మరియు ఇస్లామిక్ శైలిలో నిర్మించబడింది. రామాయణం, శివపురాణం, భాగవతం, మహాభారతం, జగన్నాథుడు, శ్రీవేంకటేశ్వరుడు, అయ్యప్ప కథలు కూడా రాళ్లపై చెక్కబడ్డాయి. గంగా, యమునా నదులను ప్రతిబింబించేలా ఆలయం కింద ప్రత్యేక ఫోకస్ లైట్లను ఏర్పాటు చేశారు.

## హిందువులు గర్వించేలా అబుదాబిలో ఆలయం

**అబుదాబీ,ఫిబ్రవరి14(వెలుతురు):** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అనగానే అక్కడి ఆంక్షలు గురించి ఎక్కువగా గుర్తుకు వస్తుంది. మహిళల మీద కఠినమైన ఆంక్షలు ఒకప్పుడు ఉండేవి. కానీ ఇప్పుడు ఆ దేశంలో పరిస్థితులు చాలా మారాయి. మహిళలు అన్ని రంగాల్లోనూ పని చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తూ ఉన్నారు. భారత్ నుంచి ఎంతో మంది జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్ళి పనులు చేస్తూ ఉంటారు.

ాధారణంగా దుబాయ్ అంటే ముస్లిం జనాభా ఎక్కువగా ఉంటుంది. ఉపాధి కోసం వలసల కారణంగా హిందువుల సంఖ్య కూడా పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో అక్కడ తొలి %BAPS హిందూ దేవాలయం నిర్మించారు. ఫిబ్రవరి 14న ఈ హిందూ దేవాలయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఆ దేశంలోనే తొలి హిందూ దేవాలయానికి ఎన్నో ప్రాముఖ్యతలు ఉన్నాయి. అబుదాబిలోనే ఏర్పాటు చేసిన ఈ ఆలయం మిడిల్ ఈస్ట్ లోనే అతిపెద్ద దేవాలయంగా గుర్తింపు సంపాదించుకుంది.

### ఏడు శిఖరాలకు ప్రతీక

యూఏఈ లోని ఏడు ఎమిరేట్స్‌కి ప్రతీకగా ఏడు శిఖరాలు ఏర్పాటు చేశారు. ఇందులో రామాయణం, మహా భారతం, భాగవతం, శివ పురాణాల నుంచి కథలను వివరించే ఏడు మందిరాలు ఉన్నాయి. ఈ శిఖరాల మీద వేంకటేశ్వర స్వామి, నారాయణుడు, జగన్నాథుడు, అయ్యప్ప వంటి దేవుళ్ళకి సంబంధించిన వర్ణనలు అందంగా చెక్కారు.

పంచ భూతాలైన భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం మూలకాలని సూచించే విధంగా డోమ్ ఆఫ్ హార్మోని రూపొందించారు. ఈ ఆలయం గోడల మీద గుర్రాలు, ఒంటెలు, ఏనుగుల బొమ్మలని చెక్కారు. అది మాత్రమే కాదు ఆలయ ప్రధాన ద్వారం దగ్గర అయోధ్య రామ మందిర నమూనాని 3 డీ రూపంలో ఏకశిలపై రూపొందించారు.

ఈ ఆలయం 108 అడుగుల ఎత్తుగా ఉంటుంది. ప్రాచీన



హిందూ గ్రంథాలైన శిల్ప శాస్త్రాల నుంచి ప్రేరణగా ఈ ఆలయం రూపొందించారు. పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా మారనున్న ఈ భారీ నిర్మాణంలో సుమార్పు 10 వేల మందికి వసతి కల్పించవచ్చు.

ఈ ఆలయం అధునాతన సెన్సార్ టెక్నాలజీకి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆలయం పునాది భాగంలో 100 సెన్సార్లు, ఆలయం అంతటా 350 సెన్సార్లని ఏర్పాటు చేశారు. ఇవి భూకంపాలు, వాతావరణంలో ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు, పీడన మార్పులకు సంబంధించిన డేటాను రికార్డ్ చేసి అందిస్తాయి.

### పింక్ రాయితో నిర్మాణం

రాజస్థాన్, ఇటలీ నుంచి తీసుకొచ్చిన గులాబీ రంగు రాయి, తెల్లని పాలరాయితో దీని నిర్మించారు. మన దేశానికి చెందిన దాదాపు 1500 మంది నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ రాతి దిమ్మెలని చేతితో చెక్కారు. 40 వేల క్యూబిక్ ఫీట్ల పాలరాయి, ఇటాలియన్ మార్బుల్.. 1.80 లక్షల క్యూబిక్ ఫీట్ల ఇసుక రాయిని ఉపయోగించారు. 18 లక్షల ఇటుకని వినియోగించారు.

ఈ ఆలయ సముదాయంలో గంగా, యమునా వంటి పవిత్ర నదుల ప్రవాహాన్ని తలపించే విధంగా కృత్రిమ జలపాతం ఏర్పాటు చేశారు. ఈ లయం సముదాయంలో ఉన్న ఫుడ్ కోర్ట్ లో రీసైకిల్ చేసిన చెక్క ప్యాలెట్ లతో బెంచీలు, టేబుల్స్, కూర్చులు రూపొందించారు

### ఆలయ చరిత్ర

2018 లో ఈ ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. అబుదాబిలో నిర్మించే ఈ హిందూ దేవాలయానికి యూఏఈ ప్రభుత్వం 2015 లో భూమిని కేటాయించింది. బోచసన్వాసి అక్షర పురుషోత్తం స్వామినారాయణ సంస్థ ఈ హిందూ దేవాలయాన్ని నిర్మించింది.

ఈ ఆలయానికి ఆ దేశ అధ్యక్షుడు రాజు షేక్ మొహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ తన 27 ఎకరాల భూమిని బాహుమానంగా ఇచ్చారు. సుమారు వెయ్యి సంవత్సరాలు ఈ ఆలయం చెక్కు చెదరకుండా ఉంటుందని అంచనా.



# కాంగ్రెస్ వైఖరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆగ్రహం
### శాసనసభ ప్రాంగణంలో నిరసన

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణ శాసనసభలో అధికార కాంగ్రెస్‌కు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. అసెంబ్లీలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు బయటకు వచ్చారు. కేసీఆర్ నల్గొం సభలో చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బాష పైన బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్దకు వెళ్తుండగా పోలీసులు, మార్షల్స్ వారిని అడ్డుకోవడంతో భారాస ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేసి.. వారితో వాగ్వాదానికి దిగారు. సభ జరుగుతున్నప్పుడు మీడియా పాయింట్ వద్దకు అనుమతులు ఉండవని పోలీసులు చెప్పగా.. ఆ ఉత్తర్వులు చూపాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ వద్ద వెళ్లే అవకాశం లేదా? అని వారు ప్రశ్నించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టడంతో అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కడియం శ్రీహరి తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్యేల గొంతు నొక్కి.. ఎమ్మెల్యేలపై ఆంక్షలు ఎందుకని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ ఎందుకు 3-4వేల మంది పోలీసులను మోహరించారని ఆరోపించారు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు అనుమతి ఇస్తారా లేద కంచెలు బద్దలు కొట్టాలా? అని పాడి కౌశిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజ్యసభ ఎన్నికలకు
# టీడీపీ దూరం
### వైసీపీ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం!

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** ఏపీలో రాజ్యసభ ఎన్నికలపై ఉత్కంఠ వీడింది. మూడు స్థానాలను వైసీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకోనుంది. ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని టీడీపీ నిర్ణయించింది. ఇక వైసీపీ అభ్యర్థుల విజయం లాంఛనమే కానుంది. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు బుధవారం ఉండవల్లిలో తన నివాసంలో పార్టీ కీలక నేతలతో సమావేశమయ్యారు. సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ తో భేటీ అయ్యారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై చర్చించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే యోచన లేదని పార్టీ నేతలకు చంద్రబాబు స్పష్టతనిచ్చారు. "రా కదలి రా" సభలు, లోకేష్ "శంఖారావం" పై ఈ సమావేశంలో చంద్రబాబు చర్చించారు. ఎన్నికలకు ఇక 56 రోజులే ఉందని నాయకులు పూర్తిగా యాక్టివ్ కావాలని చంద్రబాబు సూచించారు. వైసీపీ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు టీడీపీలోకి వస్తారని జరుగుతున్న ప్రచారంపై పార్టీ నాయకులు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు. వైసీపీ కీలక నేతలు టచ్‌లోకి వచ్చిన మాట నిజమేనని క్లారిటీ ఇచ్చారు.వైసీపీ నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేమని కూడా చంద్రబాబు తేల్చిచెప్పారు పొత్తులు, కొత్తగా నేతల చేరికల వల్ల పార్టీలో ఎప్పటి నుంచో కష్టపడి పనిచేస్తున్న నేతల రాజకీయ భవిష్యత్‌కు నష్టం జగరకుండా చూస్తానని హామీ ఇచ్చారు. తొలు నుంచి పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా కల్పించారు. వైఎస్ఆర్సీపీ రాజ్యసభ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిలను సీఎం వైఎస్ జగన్ ఎంపిక చేశారు. ఆ తర్వాత ఈ ముగ్గురు నేతలు సీఎం క్యాంప్ కార్యాలయంలో జగన్ ను కలిశారు. వారికి ముఖ్యమంత్రి బీ-ఫారాలు ఇచ్చారు. అనంతరం ఈ ముగ్గురు అభ్యర్థులు సోమవారు నామినేషన్ల సమర్పించారు. టీడీపీ పోటీకి దూరంగా ఉండటంతో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు.

# డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక విభాగం
### రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక విభాగం పనిచేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్బీ స్టేడియంలో కానిస్టేబుళ్ల కు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం




మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది ఉద్యమించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేస్తుందని చెప్పారు.

కానిస్టేబుల్స్ మాత్రమే కాదు మిగతా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# ప్రత్యేక హోదా గురించి ఏనాడైనా కేంద్రాన్ని అడిగారా?

◆ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
ఎన్నికల ముందు 25 ఎంపీలు గెలిస్తే దిల్లీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన వైకాపా.. ఆ దిశగా కృషి చేసిందా? అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రశ్నించారు.



మన్యం జిల్లాలో జరిగిన శంఖారావం సభలో లోకేశ్ మాట్లాడారు. వైకాపాకు 22 మంది లోక్‌సభ, 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నప్పటికీ.. ప్రత్యేక హోదాపై ఏనాడైనా కేంద్రాన్ని అడిగారా?అని నిలదీశారు. వైకాపా నాయకులు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని.. అసలు ఆ పార్టీలోనే సామాజిక అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఎన్నికల వేళ సీఎం జగన్ ఇప్పటివరకు 63 మంది ఎమ్మెల్యేలు, 16 మంది ఎంపీలను బదిలీ చేశారన్నారు. వారిలో 90 శాతం మంది బీసీ, ఎస్సీ నాయకులే ఉన్నారని లోకేశ్ ఆరోపించారు.

# అలాంటి ప్రచారంలో సజ్జల దిట్ట

◆ 'పొన్నూరులో ఫామ్-6 దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు?
◆ మంగళగిరికి ఓటు బదిలీకి ఫామ్-8 దరఖాస్తు చేయాలి కదా?
◆ తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు రెండుచోట్లా ఓటుహక్కు ఉండటం విమర్శలకు తావిస్తోన్న విషయం తెలిసిందే. సజ్జల, ఆయన భార్య లక్ష్మి, కుమారుడు భార్గవ్‌రెడ్డి, కోడలు నవ్యకు మంగళగిరి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్నట్లు తేలింది. దీనిపై తాజాగా తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తీవ్రంగా స్పందించారు. "పొన్నూరులో ఫామ్-6 (కొత్తగా ఓటు హక్కు కోసం) దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు? మంగళగిరికి ఓటు బదిలీ కోసం ఫామ్-8 దరఖాస్తు చేయాలి కదా? ఉన్న ఓటును బదిలీ చేసుకోకుండా కొత్తగా ఫామ్-6 ఎందుకు పెట్టారు? రెండు చోట్ల దరఖాస్తులపై సంతకాలు చేసిందెవరు?ఇలా చేయడం నేరం కాదా? చట్టప్రకారం శిక్షార్హులు కాదా? అడ్డంగా దొరికిపోయాక ఫామ్-7 బయటపెట్టడం విడ్డూరంగా ఉంది. గోబెల్స్ ప్రచారంలో ఉత్తమ అవార్డు సజ్జలకే దక్కుతుంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేయడంలో ఆయన దిట్ట. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)కి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరతాం" అని ధూళిపాళ్ల తెలిపారు.



# రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది

◆ మంత్రి బొత్స సత్యనారాయణ

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** విభజన చట్టంలోని అంశాలను సాధించడమే తమ పార్టీ విధానమని, రాష్ట్రానికి చట్టపరంగా రావాల్సిన వాటి గురించే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "హైదరాబాద్.. పదేళ్లపాటు ఉమ్మడి రాజధాని అన్నారు. పదేళ్లు పూర్తయ్యాక రాజధానిపై కేంద్రమే నిర్ణయం తీసుకుంటుంది. పాలనా రాజధానిగా విశాఖను చేద్దామంటే అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల బకాయిలపై మంత్రి స్పందిస్తూ.. గత ప్రభుత్వాలు ఎప్పుడూ బకాయిలు పెట్టలేదా? అని ప్రశ్నించారు. ఉద్యోగులు సమ్మెకు వెళ్లకూడదని తాము కోరుకుంటున్నామన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని వివరించారు.




# అందరినీ తీసుకోలేం...

**వైకాపా ముఖ్యనేతలు తెదేపాకు టచ్‌లోకి వస్తున్నారు**

**తెదేపా అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
వైకాపా ముఖ్యనేతలు తెదేపాకు టచ్‌లోకి వస్తున్నారని.. అలాగని ఆ పార్టీ నుంచి వచ్చిన అందరినీ తీసుకోలేమని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నీ ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఉండవల్లిలోని నివాసంలో పలువురు పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రా.. కదలిరా.., లోకేశ్ శంఖారావం సభలతో పాటు వివిధ రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పార్టీ నేతలు యనమల, నిమ్మల, అనగాని, గొట్టిపాటి, కంభంపాటి పాల్గొన్నారు. "పొత్తులు, చేరికల వల్ల పార్టీలో కష్టపడిన నేతలకు నష్టం జరగకూడదు. వారి భవిష్యత్తుకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. దానికే అధిక ప్రాధాన్యత ఇస్తాం" అని తెలిపారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అంశంపైనా చంద్రబాబు వద్ద పార్టీ నాయకులు ప్రస్తావించారు. చంద్రబాబు స్పందిస్తూ.. "రాజ్యసభ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిని పోటీకి నిలబెట్టే ఆలోచన లేదు"అని చెప్పారు.







# వైభవంగా మండమెలిగే ఉత్సవం...

## వన దేవతల జాతరకు అంకురార్పణ

**మేడారం,ఫిబ్రవరి14(వెలుతురు):**
ఆదివాసీల మహాకుంభమేళాకు వేళ అయింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర ప్రారంభమైంది.. ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం వన దేవతల జాతరకు అంకురార్పణ జరిగింది. మేడారం సమ్మక్క సారక్క జాతరలో అత్యంత కీలక ఘట్టమైన మండమెలిగే ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు ఆదివాసీలు. సమ్మక్క పూజారులు ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి మేడారంలోని సమ్మక్క గుడి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సమ్మక్క పూజారి సిద్ధబోయిన మునీందర్ ఇంటి నుంచి పసుపు, కుంకుమలు తీసుకొని డోలు వాయిద్యాల నడుమ పూజారులు సమ్మక్క గుడికి చేరుకుని.. పూజా సామగ్రిని శుభ్రం చేశారు. ఆ తర్వాత పసుపు, కుంకుమలతో అమ్మవార్లను అలంకరించారు. అలాగే, గ్రామ శివారులోని పోచమ్మ, మైసమ్మ ఆలయాల దగ్గర పూజాలు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయిని పవిత్ర జలంతో శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. గ్రామంలో దుష్ట శక్తులు రాకుండా కోడి పిల్లను, మామిడి తోరణాలు కట్టి రోడ్డుకు ఇరువైపులా బురక కర్రలు పాతి పూజలు చేశారు. మరోవైపు కన్నెపల్లిలోని సారలమ్మ గుడి దగ్గర కూడా మండమెలిగే పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయంతో పాటు అమ్మవారి వస్త్రాలు, పూజా సామగ్రిని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేసి మామిడి తోరణాలతో అలంకరించారు. ఇక రాత్రి సమయంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య, పూజారులు కలిసి పసుపు, కుంకుమలు తీసుకొని బూర కొమ్ముల శబ్దాలు, డోలు వాయిద్యాల మధ్య సమ్మక్క గద్దె పైకి చేరుకుంటారు. గద్దెలపై పసుపు, కుంకుమల పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి గద్దెల ప్రాంగణంలోనే ఇవాళ రాత్రంతా జాగారం చేస్తారు. గురువారం ఉదయాన్నే సమ్మక్క పూజారులు పూజా సామగ్రితో మళ్లీ గుడికి వెళ్లి పూజలు చేస్తారు. జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు ఈ మండమెలిగే పూజ చేస్తారు. ఈ పూజ జరిగిందంటే.. అధికారికంగా జాతర ప్రారంభమైనట్టే.. అంటే జాతర మొదలైందన్నమాట.. దీంతో భక్తజనం మేడారానికి పోటెత్తుతోంది. ఇక ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మహా జాతర జరగనుంది. ఫిబ్రవరి 21న బుధవారం.. కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెపైకి తీసుకొస్తారు. అదే రోజు పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును, కొండాయి గ్రామం నుంచి గోవిందరాజును మేడారం గద్దలపైకి చేర్చుతారు.. 22న గురువారం.. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకొచ్చి. గద్దెపై ప్రతిష్ఠించడంతో జాతర ప్రధాన ఘట్టానికి చేరుతుంది. 23న శుక్రవారం.. వన దేవతలు గద్దెలపై కొలువుదీరుతారు. 24న దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. ఈ ఏడాది జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం.

**కోటి ఆసుపత్రి సూపర్డెంట్ అధికార దుర్వినియోగంపై**

# సమగ్ర విచారణ జరిపించాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి 14(వెలుతురు):**
ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సుల్తాన్ బజార్ కోటి ఆసుపత్రి సూపర్డెంట్ డా. రాజ్యలక్ష్మి చేస్తున్న అధికార దుర్వినియోగం ఆగడాలు సిబ్బంది వేధింపులపై సమగ్ర విచారణ జరిపించాలని గోల్నాక డివిజన్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జోహరుద్దీన్ డిమాండ్ చేశారు. తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ నిరాహార దీక్ష చేస్తూ నిమ్స్ లో అడ్మిట్ అయినప్పుడు డ్యూటీలో ఉన్న డాక్టర్ రాజలక్ష్మి



కెసిఆర్ కు సపోర్ట్ చేస్తూ అతనిని దొంగ చాటుగా తన ఆబ్రాన్ కోర్టు జేబులో తీసుకొచ్చిన ఆహార పానీయాలు సిసి కెమెరాకు అడ్డువ నిలబడి సర్వే చేస్తూ కేసీఆర్ వారి కుటుంబ సభ్యులను మంచిగా చేసుకొని ఆ సమయంలో కేసీఆర్ తో దిగిన ఫోటో తన వద్ద పెట్టుకొని అదే ఫోటో ప్రగతిభవన్లో ఉన్నదని చెప్పి దానిని ఆసరాగా చూపి అవినీతికి పాల్పడుతూ సిబ్బందిని బెదిరిస్తూ నాన్న దుర్భచర్ల ఆడుతూ గత ప్రభుత్వ సపోర్టుతో అనేక రకాలుగా ఇష్టానుసారం అక్రమాలకు పల్పడుతున్నాటు ఆరోపించారు. ఆస్పత్రిలో అవినీతి తారస్థాయిలో పెరిగి పర్మినెంట్ ఉద్యోగులను అణచివేస్తూ ప్రైవేటు ఉద్యోగులతో లంచాలు తీసుకుంటున్నారని ఆసుపత్రి సూపర్డెంట్ ఒక నియంతగా ప్రవర్తిస్తుందని ప్రధానంగా లేబర్ రూమ్ ఆపరేషన్ థియేటర్ వద్ద డెలివరీ అయిన పేషెంట్ దగ్గర మగ పిల్లవాడు పుడితే 3000 ఆడపిల్ల పుడితే 2000 కాగా ఓపి రిజిస్ట్రేషన్ వద్ద ఒక చీటీ కొరకు 50 నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి రోగులు ఆస్పత్రి లోపలికి వెళ్లాలంటే సిగరెట్ గాడుతో నానా ఆవశలు పడుతున్నారని లోపలికి వెళ్లాలంటే 50 నుంచి వంద రూపాయలు సమర్పించాల్సిందే ఈ ఆస్పత్రిలో జరిగే ప్రతి సేవకు ఒక ధరలను ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి దీని కొరకు ప్రత్యేకంగా ఆ సూపర్డెంట్ ఇద్దరు సూపర్వైజర్లను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బందిని మధ్య మధ్యలో ఉద్యోగం నుంచి తీసివేస్తూ డ్యూటీలో చేర్చుకోవడానికి పది నుండి 20వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

**గత ప్రభుత్వంలో ఈమె ఆడింది ఆట పాడింది పాట..**

గతంలో జరిగిన ఫార్మసీ అక్రమణలపై విజిలెన్స్ వాళ్ళు ఎంక్వయిరీ జరిపిన ఇప్పటివరకు ఎవరి మీద చర్యలు తీసుకోలేదు, ఒక పురాతన ఆసుపత్రిని కూలగొట్టి దాని స్థానంలో కొత్త ఆసుపత్రిని నియమించారు. కొలగొట్టిన పాత సామాన్లు పాత ఫర్నిచర్సులు కం ప్యూటర్స్ సిస్టములు తరలించినట్లు తెలిసింది. కావున నేను ఈ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజ్యలక్ష్మి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై తక్షణమే దీనిపై ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నిజ నిర్ధారణ కమిటీ వేయాలని డిమాండ్ చేసారు.

# ఎర్ర రక్త కణాల సగటు జీవిత కాలము 112 రోజులు మాత్రమే

**రక్తం ఇవ్వకున్నా ఎర్ర రక్త కణాలు తగ్గిపోతాయి**

**రక్తదానం చేయడమే మంచిది : డా. లిల్లీ మేరి**

**హైదరాబాద్ ఫిబ్రవరి 14 (వెలుతురు):**
ఎర్ర రక్త కణాల (RBC) సగటు జీవిత కాలం 110 మొదలు 112 రోజులు మాత్రమే అని, ఈ కాల వ్యవధి అనంతరం అవి శరీరంలో నశించిపోతాయి అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి అన్నారు. బాలాజీ నగర్ లో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లిల్లీ మేరి మాట్లాడుతూ ఎర్ర రక్త కణాల స్థానములో కొత్తవి చేరతాయి అని. ఈ క్రమ విధానములో ప్రతి మానవునిలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి మీరు రక్త దానము చేయకపోయినా ఎర్ర రక్త కణాలు నశించిపోతాయి, కాబట్టి రక్తదానం చేయడమే మంచిది అని, మన శరీరంలో సహజంగా నశించిపోయేలా చేయటం కంటే సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి అన్నారు.



# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాబోదు...

**తేల్చిచెప్పిన లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే**


**న్యూ డిల్లీ ఫిబ్రవరి 14(వెలుతురు):**
శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాబోదని ఆ పార్టీ లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే తేల్చిచెప్పారు. తమ వర్గం ఏ రాజకీయ పార్టీలోనూ విలీనం కాదని.. మహా వికాస్ అఘాడిలో భాగంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని సూలే స్పష్టం చేశారు. పార్టీ అధినేత శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈరోజు జరిగిన సమావేశం ర్యాలీకి సంబంధించిందని, ర్యాలీలో ప్రసంగించే నాయకుల పేర్ల గురించి చర్చ జరిగినట్లు ఆమె చెప్పారు. కాంగ్రెస్లో ఎన్సీపీ విలీనం కానుందన్న వార్తల నేపథ్యంలో సుప్రియా సూలే ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు.శరద్ పవార్ నివాసంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు అనిల్ దేశ్ముఖ్, రాజేశ్ తోపేతో పాటు ఎంపీలు అమోల్ కోల్హే, శ్రీనివాస్ పాటిల్తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్లో తమ వర్గం విలీనమయ్యే అవకాశం కూడా లేదని, తప్పుడు వార్తలను నమ్మవద్దని అనిల్ దేశ్ ముఖ్ సూచించారు. కొత్త ఎన్నికల గుర్తు పొందాలని నిర్ణయించినట్లు తెలిపారు. కొత్త పేరు-కొత్త గుర్తుతో ప్రజల్లోకి వస్తామని పేర్కొన్నారు.కాగా.. ఎన్సీపీకి మొత్తంగా 53 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అజిత్ వర్గంగా చీలిన తర్వాత ఎన్సీపీపై శరద్ పవార్ నియంత్రణ కోల్పోతూ వచ్చారు. ప్రస్తుతం ఆయన వెంట 12మంది ఎమ్మెల్యేలే ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ఎవరిదనే విషయమై రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు గడియారం వారికే కేటాయించింది. శరద్ వర్గానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ- శరద్ చంద్ర పవార్ అనే పేరు ఖరారు చేసింది.



# భూ భవన దాతకు ఘన సన్మానం

**పశ్చిమ గోదావరి ఫిబ్రవరి 14 (వెలుతురు):**
భూమిని దానం చేయడమే గొప్ప విషయమైతే, దానం చేసిన భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసి, సమాజానికి అంకితం చేసారు నాగులకొండ గోపి సత్యనారాయణ, శాంతి రత్న గార్లును బుదవారం ఘనంగా సన్మానించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు చిత్తరువు గట్టులో శ్రీ సాయి గాయత్రి వి.బ్రా ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ సభలో ఇరువురు దంపతులకు ఘన సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అతిథిగా హాజరైన వెస్కో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ, గోపి సత్యనారాయణ సత్యసాయి సేవా సమితి ద్వారా సమాజానికి బహు విధమైన సేవలు అందజేయడమే కాక, ఈరోజు తన స్వంత భూమి లో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసి సమాజానికి అంకితం చేయడం వారి సేవా తత్పరత పరాకాష్ఠ అని అన్నారు. మొదటి అంతస్తు డైనింగ్ హాల్ నిర్మాణానికి అధిక మొత్తంలో విరాళం ఇచ్చిన ముదపాక శివ వరప్రసాద్/ముదపాక కేదార్ రూ.2,50,002/-, కొచ్చెర్ల కామేశ్వరరావు సోదరులు 1,75,000/-, నాగులకొండ జైజీనాథ స్వామి 1,11,123/-, బంగారు తాతారావు 1,01,116/-, నాగులకొండ చిన్న వీరభద్రం 1,01,116/-, నాగులకొండ లక్ష్మీనారాయణ 1,01,116/-, నాగులకొండ అశోక్ కుమార్ 1,00,116/-, బంగారు శ్రీనివాస్ 1,01,116/-, మొదలైన దాతలు అందరికీ వెస్కో ట్రస్ట్ తరఫున ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.





# క్యూట్ ఫొటోలతో కేకపెట్టిస్తుంది

అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. ఆతర్వాత సమ్మోహనం తో సూపర్ హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. చూడ చక్కని రూపంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్ లో పలు ల్లో నటించినప్పటికీ చెలియా తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది అదితి రావు హైదరి. ఆతర్వాత ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వం వహించిన సమ్మోహనం తో తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఈ లో సుధీర్ బాబు హీరోగా నటించాడు. మొదటి అయినా తెలుగులో చక్కగా మాట్లాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది అదితి. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. సమ్మోహనం సూపర్ హిట్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా వరుణ్ తేజ్ తో అంతరిక్షం, నాని , సుధీర్ బాబు మల్టీస్టారర్ వి, శర్వానంద్, సిద్దార్థ్ మల్టీస్టారర్ మహాసముద్రంలాంటి లు చేసింది కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది అదితి రావు హైదరి. తమిళ్ లోనూ ఇప్పుడు ఈ చిన్నది పెద్దగా కనిపించడం లేదు’. అక్కడ హే సినామిక అనే లో నటించింది. ఈ లో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. అలాగే కాజల్ అగర్వాల్ మరో హీరోయిన్ గా నటించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. సోషల్ మీడియాలో అదితి షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. చీరకట్టుతో పాటు మోడ్రన్ డ్రస్సుల్లోనూ అదరగొడుతుంది ఈ అమ్మడు. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది అదితి రావు హైదరి. చీరకట్టులో ఈ అమ్మడి అందం మరింత ఎక్కువైంది అంటున్నారు ఫ్యాన్స్. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ వస్తున్నాయి.







### పాన్ ఇండియా రేంజ్‌లో

# ఇస్మార్ట్ శంకర్ పార్ట్ 2

మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. లైగర్ తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్ కు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి.

ఇప్పుడు అప్‌డేట్ విషయంలో మాత్రం సైలెంట్‌గా ఉన్నారు. లైగర్ తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు. దీంతో నెక్ట్స్ తో టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్... హిట్ ఫార్ములాకు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. కానీ ఇంత వరకు ప్రమోషన్స్ మాత్రం స్టార్ట్ చేయలేదు టీమ్. పాన్ ఇండియా రిలీజ్ అంటే మినిమమ్ నెలన్నర ముందు నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ అవ్వాలి. కానీ డబుల్ ఇస్మార్ట్ టీమ్ మాత్రం ఇంత వరకు ఆ ఊసే ఎత్తటం లేదు. అసలు షూటింగ్ స్టేటస్ ఏంటన్న విషయంలో కూడా క్లారిటీ లేదు. మరి ఇప్పటికైనా పూరి టీమ్ ప్రమోషన్స్ షురూ చేస్తుందేమో చూడాలి.

# ‘మిస్టర్ బచ్చన్’ నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల

‘మాస్ మహారాజా’ రవితేజ హిట్, ఫ్లాఫ్‌లతో సంబంధం లేకుండా సినిమా మీద సినిమా చేసుకుంటూ జెట్ వేగంతో దూసుకుపోతున్నారు. రవితేజ నటించిన ‘ఈగల్’ సినిమా తాజాగా విడుదలై థియేటర్లలో దూసుకుపోతుంది. ఈగల్ హిట్ ఎంజాయ్ చేస్తున్న రవితేజ.. అదే ఊపులో తన తదుపరి సినిమా ‘మిస్టర్ బచ్చన్’ షూటింగ్‌లో బిజీ అయిపోయారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా తాజాగా కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. నేడు ‘వాలెంటైన్ డే’ సందర్భంగా ఈ చిత్రం నుంచి చిత్ర యూనిట్ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది.ప్రేమికుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ వదిలారు. రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్న రొమాంటిక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అయింది. ‘రవితేజ గట్టిగానే పట్టుకున్నాడే’ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మిస్టర్ బచ్చన్‌కు ‘నామ్ తో సునా హొగా’ అనేది ట్యాగ్‌లైన్. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన లుక్‌తో కనిపించనున్నారని, ఆయన కెరీర్‌లో ‘మిస్టర్ బచ్చన్’ సినిమా ప్రత్యేకంగా అవుతుందని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు.



# జై హనుమాన్ హీరోగా కెజిఎఫ్ యష్


ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సినిమా హనుమాన్.. ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్ ను షేక్ చేసింది.. తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సోషియో ఫాంటసీ సూపర్ హీరో చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతం చేసింది.. హనుమాన్ చిత్ర విజువల్స్ అబ్బురపరిచాయి. కేవలం రూ. 50 కోట్ల బడ్జెట్ లో ఇంత క్వాలిటీ విజువల్స్ ఏమిటని జనాలు నోరెళ్లబెట్టారు.. స్టార్ డైరెక్టర్స్ కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించారు.. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తుంది. ఈ మూవీ వరల్డ్ వైడ్ రూ. 300 కోట్ల వసూళ్లు రాబట్టింది. తేజ సజ్జా వంటి ఒక యంగ్ హీరో చిత్రం ఈ స్థాయి వసూళ్లు సాధించడం ఊహించని పరిణామం. కేవలం కంటెంట్ ఆధారంగా హనుమాన్ భారీ వసూళ్లు రాబట్టింది. కాగా హనుమాన్ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించాడు. జై హనుమాన్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది.. అయితే ఈ సినిమాలో హనుమాన్ హీరో గా కథ మొత్తం ఉంటుందని డైరెక్టర్ చెప్పారు.. ఇక ఆ పాత్ర కోసం ఒక స్టార్ హీరోను దించుతున్నట్లు చెబుతున్నారు.. హనుమాన్ లో ఫేస్ సరిగా రివీల్ చేయకపోయినప్పటికీ హనుమాన్ పాత్ర చేసింది రానా అని కథనాలు వెలువడ్డాయి. దీంతో జై హనుమాన్ హీరో రానా అని జనాలు ఫిక్స్ అయ్యారు. అయితే ఈ ప్రాజెక్ట్ హీరోగా యష్ ని తీసుకోవాలని అనుకుంటున్నారట భారీ బడ్జెట్ మూవీ కావడంతో యష్ ని లైన్లోకి తెస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.. కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ రానుందని తెలుస్తుంది..



### ఓటీటీలోకి వచ్చేసిన

# రొమాంటిక్ లవ్ స్టోరీ

అశోక్ సెల్వన్ హీరో గా నటించిన లేటెస్ట్ మూవీ సబా నాయగన్..ఈ మూవీలో కలర్ ఫోటో ఫేమ్ చాందిని చౌదరితో పాటు మేఘా ఆకాష్ మరియు కార్తిక మురళీధరన్ హీరోయిన్లు గా నటించారు. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ప్రభాస్ సలార్ కు పోటీగా డిసెంబర్‌లో 22 న థియేటర్ల లో రిలీజై మంచి వసూళ్లను రాబట్టింది.సబా నాయగన్ మూవీ వాలెంటైన్స్ డే కానుకగా బుధవారం ఓటీటీలో రిలీజైంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ సినిమా ను రిలీజ్ చేశారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ట్రెండింగ్ మూవీస్‌లో ఒకటిగా సబా నాయగన్ నిలిచింది. తాగిన మత్తు లో సబా (అశోక్ సెల్వన్) అనే యువకుడు న్యూసెన్స్ క్రియేట్ చేస్తాడు. అతడిని పోలీసులు అరెస్ట్ చేస్తారు. లవ్ ఫెయిల్యూర్‌తోనే సబా పిచ్చి పిచ్చిగా ప్రవర్తించాడని పోలీస్ ఆఫీసర్ అర్థం చేసుకుంటాడు. అతడి ప్రేమకథను గురించి అడుగుతాడు. సబా జీవితంలోకి వచ్చిన రియా, మేఘ, దీప్తి ఎవరు.. అస్సలు ఈ ముగ్గురిలో సబా ఎవరిని ప్రేమించాడు అన్నదే ఈ మూవీ కథ.డిఫరెంట్ టైమ్ పీరియడ్స్‌లో సాగే లవ్ స్టోరీగా దర్శకుడు సీఎస్ కార్తికేయన్ ఈ మూవీని తెరకెక్కించాడు. థియేటర్లలో ఈ మూవీ పదిహేను కోట్లకుపైగా వసూళ్లను దక్కించుకున్నది. ఈ రొమాంటిక్ లవ్ స్టోరీని స్క్రీన్‌పై ప్రజెంట్ చేసిన తీరుతో పాటు అశోక్ సెల్వన్, మేఘూకాష్, చాందిని చౌదరి యాక్టింగ్ అభిమానులను ఎంత గానో మెప్పించాయి..కాగా సబా నాయగన్ మూవీ చాందిని చౌదరి ఫస్ట్ తమిళ్ మూవీ కావడం విశేషం. కాలేజీలో సబాను ప్రేమించే యువతిగా చాందిని చౌదరి కనిపించింది.



# చెల్లెమ్మ, వదినమ్మలతో చంద్రబాబు కుట్రలు

**ఒంటరిగా జగన్‌ను ఎదుర్కోలేని చంద్రబాబు**

**అందరిని వెంటబెట్టుకుని ఎన్నికలకు వస్తున్నారు**

**ప్రతిపక్షాలపై మాజీ మంత్రి కొడాలి నాని సెటైర్లు**



**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** ఏపీలోని ప్రతిపక్షాలపై మాజీ మంత్రి కొడాలి నాని సెటైర్లు వేశారు. చెల్లెమ్మ, వదినమ్మలతో చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలకు తెర లేపాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు, బీజేపీ వదినమ్మ, కాంగ్రెస్ చెల్లెమ్మ, ఉత్త పుత్రుడు, దత్తపుత్రుడిని కట్టగట్టి బంగాళాఖాతంలో పడేయాలని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఒంటరిగా జగన్‌ను ఎదుర్కోలేని చంద్రబాబు అందరిని వెంట బెట్టుకుని ఎన్నికలకు వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వీళ్ళందరూ ఉన్న ధైర్యం సరిపోని చంద్రబాబు ఢిల్లీ పెద్దలను మబ్బులో పెడదామని వెళ్ళాడని ఆరోపించారు. అక్కడ ఉన్నది అమిత్ షా, మోడీ కావడంతో వాళ్లిచ్చిన ఆఫర్ దెబ్బకు.. హైదరాబాద్ వెళ్లి మంచంపై పడి వారం నుంచి ఏపీకి రావడం లేదని ఆయన ఆరోపణలు చేశారు. ఢిల్లీ పెద్దల దెబ్బతో ముందు నుయ్యి, వెనక గొయ్యిలా చంద్రబాబు పరిస్థితి మారిందన్నారు.పవన్ హెలిప్యాడ్ అనుమతి అంశంపై కొడాలి నాని స్పందించారు. హెలికాప్టర్ లేకపోతే పవన్ భీమవరం వెళ్లలేడా అంటూ ప్రశ్నించారు. ఇళ్ల మధ్య హెలికాప్టర్ దిగడానికి అధికారులు ఒప్పుకోకపోవడంతో భీమవరం పర్యటన పవన్ కళ్యాణ్ వాయిదా వేసుకున్నాడని ఆయన విమర్శించారు. జనంలోకి వెళితే ఎన్ని సీట్లలో పోటీ చేస్తామని కేడర్ అడుగుతారన్న భయంతో దత్తపుత్రుడు హెలికాప్టర్ డ్రామా ఆడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పెద్దలు చెబితేనే ఎన్ని సీట్లలో పోటీ చేస్తామో పవన్ చెప్పగలడన్నారు. మంగళగిరి నుంచి గంటన్నరలో భీమవరం చేరుకునే అవకాశం ఉంది.. లేదా ఊరు బయట హెలికాప్టర్ ల్యాండింగ్ చేసుకుని వెళ్ళవచ్చన్నారు. భీమవరం ప్రజలు ఆలోచించుకోవాలి.. ఒకవేళ గెలిస్తే హెలికాప్టర్ లేకపోతే ఎమ్మెల్యేగా పవన్ మీ ఊరు రాడు గమనించుకోవాలని కొడాలి నాని పేర్కొన్నారు.

**జనసేనకు గ్లాస్ గుర్తు రద్దుపై**

# విచారణ వాయిదా

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** జనసేనకు గ్లాస్ గుర్తు రద్దు చేయాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ







దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించడాన్ని తన పిటిషన్‌లో తప్పుబట్టారు. హైకోర్టులో విచారణ నేపథ్యంలో ఫ్రీ సింబల్ గా ఉన్న గాజు గ్లాస్ కోసం తొలుత జనసేన దరఖాస్తు చేసిందని కోర్టుకు ఈసీఐ తెలిపింది. జనసేన, ఈసీఐ కలిసి కుమ్మక్కై ఇలా చేశారని కోర్టులో పిటిషనర్ రాష్ట్రీయ కాంగ్రెస్ పార్టీ వాదనలు వినిపించింది. ప్రభుత్వ ఆఫీసు ఉదయం 10 గంటల వరకు తెరవరని దరఖాస్తు స్వీకరణ సమయం 9.15గా ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. అభ్యంతరాలను కౌంటర్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. కొద్దిరోజుల కిందట జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసింది. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా ఉత్తర్వులు పంపించింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేశారు. అయితే మధ్యలో గాజు గ్లాస్ ను ఫ్రీ సింబల్ గా ప్రకటించింది ఎన్నికల సంఘం. ఇప్పుడేమో తిరిగి ఆ పార్టీకే ఇవ్వడంపై హై కోర్టును ఆశ్రయించారు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్. గాజు గ్లాసును ఫ్రీ సింబల్ గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాస్తు చేశానని అంటున్నారు పిటిషనర్.

**తాడిపత్రిలో డీజిల్ దొంగ ఎవరో**

# ప్రజలకు తెలియాలి...

**ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రిలో డీజిల్ దొంగ ఎవరో ప్రజలకు తెలియాలని ఆయన అన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు డీజిల్ బిల్లులు, ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డీజిల్ బిల్లుల వ్యత్యాసం ప్రజలు గమనించాలని కేతిరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో ఆలీబాబా 40 దొంగలు ఉన్నారని.. ఆలీబాబా 40 దొంగల నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. మా పార్టీ జెండా కింద ఉండి ఇతర పార్టీకి మద్దతు పలికే వారికి సిగ్గు శరం ఉంటే పార్టీ వదిలి వారి బస్సులను క్లీన్ చేయాలన్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని తాను కాదన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చినా తనకే ఫోను వస్తుందని అంటే తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ లేనట్లే కదా అంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎద్దేవా చేశారు.

# ఏపీ సెట్స్ 2024 షెడ్యూల్ విడుదల

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** అమరావతి, ఫిబ్రవరి 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను ఉన్నతవిద్యామండలి ప్రకటించింది. ఏ పరీక్షలు ఏ యూనివర్సిటీ నిర్వహిస్తోంది, ఆయా పరీక్షలకు కన్వీనర్లు ఎవరనేది కూడా ఉన్నతవిద్యామండలి ప్రకటించింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ - అగ్రికల్చర్ - ఫార్మాసి కోర్సులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను కాకినాడ జేఎన్టీయూ నిర్వహించనుంది.ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను అనంతపురం జేఎన్టీయూ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల కోసం ఐసెట్‌ను శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, పీజీఈసెట్ ను వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎడ్ సెట్‌ను ఆంధ్రా యూనివర్సిటీ, లా సెట్ ను నాగార్జున యూనివర్సిటీ నిర్వహించనున్నాయి. పీజీ సెట్‌ను ఆంధ్రా యూనివర్సిటీ, పీఈ సెట్‌ను నాగార్జున యూనివర్సిటీ, ఎడ్ సెట్‌ను వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ నిర్వహించనున్నాయి. అన్ని పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో మాత్రమే జరగనున్నాయి.

# అట్టుడుకుతోన్న సందేశ్‌ఖాలీ

**టీఎంసీ నేత అఘాయిత్యాలపై పెద్దఎత్తున ఆందోళనలు**

**సందేశ్‌ఖాలీ, ఫిబ్రవరి14(వెలుతురు):** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ అట్టుడుకుతోంది. తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేత షేక్ షాజహాన్ అఘాయిత్యాలపై అక్కడి స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళన, నిరసన కార్యక్రమాలకు బీజేపీ మద్దతు ప్రకటించింది. ఇటీవల ఉత్తర 24 పరగణాల్లోని సందేశ్‌ఖాలీ ప్రాంతంలో రేషన్ కుంభకోణం విచారణ సందర్భంగా ఈడీ అధికారులు వెళ్తే, వారిపై షాజహాన్, అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. ఈ ఘటన నేపథ్యంలో అతని అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఆ ప్రాంతంలో మహిళలపై షాజహాన్, అతని అనుచరులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా అతడిని అరెస్ట్ చేయాలని బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు.రాష్ట్ర బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్, మహిళలను పరామర్శించేందుకు ప్రయత్నించిన సమయంలో బీజేపీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు వర్గాల మధ్య తోపులాటలో మంజుందార్ గాయపడి, స్పృహతప్పి వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్ర బిజెపి చీఫ్ మరియు ఇతర పార్టీ కార్యకర్తలు సందేశ్‌ఖాలీని సందర్శించడానికి అనుమతించాలని డిమాండ్ చేస్తూ బసిర్‌హట్‌లోని పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం వెలుపల నిరసన ప్రదర్శన నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ స్థానిక యంత్రాంగం ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు



విధించింది. సందేశ్‌ఖాలీలో టీఎంసీ కార్యకర్తలు నెలల తరబడి మహిళలపై అత్యాచారాలు చేస్తున్నారు, షేక్ షాహాన్, శిబు హజ్రా, ఉత్తమ్ సర్దార్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, వారిని అరెస్ట్ చేయాలని ఎస్పీని కోరేందుకు వచ్చామని, అరెస్ట్ చేయకపోతే మహిళల పరిస్థితి ఏంటని మంగళవారం మజుందార్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ..మమతా బెనర్జీ రాజకీయ ప్రయోజనాల కోసం నేరస్తుల్ని కాపాడుతోందని ఆరోపించారు. మరోవైపు బీజేపీ ప్రశాంత వాతావరణాన్ని పాడుచేస్తోందని, నిరాధార ఆరోపణలు చేస్తోందని టీఎంసీ ఆరోపిస్తోంది.

# వైఎస్ షర్మిల, సునీతలపై పోస్టులు..

**వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కడప జిల్లా పోలీసులు**

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** పులివెందులకు చెందిన వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మ, సునీత రెడ్డిలపై అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వ్యక్తిని కడప జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకుని మీడియా ముందు ప్రవేశపెట్టారు.

సోషల్ మీడియాలో వర్రా రవీంద్రకు విశాఖపట్నంనకు చెందిన తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఉదయ్ భూషణ్‌కు మధ్య పోస్టుల విషయంలో చాటింగ్ జరిగింది. దీంతో వర్రా రవీంద్రను ఎలాగైనా ఇరికించాలనే ఉద్దేశంతో షర్మిల, సునీత, విజయమ్మలపై అసభ్య పోస్టులు పెట్టేలా చేసిందని పోలీసుల విచారణలో తేలింది. వైజాగ్ కు చెందిన ఉదయ్ భూషణ్ అనే వ్యక్తిని కడప జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. పోస్టుల మధ్య వచ్చిన పంచాయతీ ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి అసభ్య పోస్టులు పెట్టే వరకు వెళ్లింది. అసలు విషయంలోకి వెళితే, గత కొంత కాలంగా వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేసి ప్రముఖులపై తప్పుడు పోస్టులు చేస్తున్నారంటూ వర్రా రవీంద్ర రెడ్డి కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు వైజాగ్ పట్టణం మహారాణి పేటకు చెందిన పినపాల ఉదయ్ భూషణ్ ఈ పనికి ఒడిగడుతున్నట్లు గుర్తించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తగా వర్రా రవీంద్ర రెడ్డి పేరుతో తప్పుడు పోస్టులు పెట్టి అతనిపై దుష్ప్రచారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వర్ర రవీంద్రారెడ్డికి అలానే ఉదయ్ భూషణ్‌కు సోషల్ మీడియాలో జరిగిన వాగ్వావాదం వల్లే ఉదయ భూషణ్ వర్ర రవి పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశాడని పోలీసులు తెలిపారు. అందులో వైయస్ షర్మిల, సునీత, విజయమ్మలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే అసభ్యకర పోస్టులపై సునీత హైదరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిం చారు. షర్మిల కూడా దీనిపై ఘాటుగానే స్పందించారు.

అయితే ఆ పోస్టులు తాను పెట్టలేదని రవీంద్ర కడప జిల్లా ఎస్పీని ఆశ్రయించడంతో అసలు కథ బయటపడింది. దీంతో ఉదయ్ భూషణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఎవరు చేసినా సైబర్ నేరం కేసులు పెడతామని హెచ్చరించారు అడిషనల్ ఎస్పీ సుధాకర్. ఉదయ్ భూషణ్ వెనుక ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.



# నన్ను విశాఖ ఎంపీగా గెలిపించండి

**ప్రజలకు కేఏ పాల్ విన్నపం**

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** ఏపీ ప్రజలకు సీఎం జగన్ నమ్మక ద్రోహం చేస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. సొంత తల్లిని, చెల్లెలిని కూడా మోసం చేసిన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. ఆనాడు షర్మిల పాదయాత్ర చేయకపోతే జగన్ అధికారంలోకి వచ్చేవాడా? అని ప్రశ్నించారు. ఈరోజు నుంచి జగన్‌పై యుద్ధం ప్రకటిస్తున్నానని చెప్పారు. జగన్, విజయసాయిరెడ్డి జైలుకి వెళ్లేవారేనని అన్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రులను తాను కలిశానని తనకు గౌరవం ఇవ్వని నాయకులు చంద్రబాబు, జగన్ అని మండిపడ్డారు.రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ కావాలో, సర్వ అభివృద్ధి చేసే తాను కావాలో ప్రజలు తేల్చుకోవాలని కేఏ పాల్ అన్నారు. విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ, జీవీఎల్ పోటీ చేయవద్దని కోరుతున్నానని చెప్పారు. బొత్స ఝాన్సీ పోటీ చేస్తే బొత్స అవినీతి చిట్టా విప్పుతానని హెచ్చరించారు. జనసేనలో టికెట్ రాని నేతలంతా ప్రజాశాంతి పార్టీలో చేరుతారని అన్నారు. తనను విశాఖ ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని స్థానాల నుంచి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణ ఎన్నికల ముందు షర్మిలా పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయవద్దని తానే చెప్పానన్నారు.కేఏ పాల్ మాట్లాడుతూ.. "ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వకపోవడం దారుణం. ఆయన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ఉంటే భారతరత్న వచ్చేది. ఇవాళ్టి నుంచి సీఎం జగన్‌తో నేను యుద్ధం ప్రకటిస్తున్నాను. మోడీ తొత్తుల పాలన కావాలా? ప్రజా సంక్షేమ కోరే ప్రజా శాంతి పార్టీ కావాలా నిర్ణయించుకోండి. నేను అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు పర్మినెంట్ జీతాలు ఇస్తా.. 2 లక్షల మంది వాలంటీర్లకు 20 వేలు జీతం ఇచ్చి పర్మినెంట్ చేస్తాను. నన్ను విశాఖ ఎంపీగా గెలిపించండి. జనసేన నుంచి టికెట్ రాని అభ్యర్థులు అంతా ప్రజాశాంతిలో పార్టీలో కలుస్తారు." అని ఆయన అన్నారు.

# కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసులు

**ఈ నెల 19న హాజరుకావాలని సమన్లు**

**ఢిల్లీ, ఫిబ్రవరి14(వెలుతురు):** లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసు ఇచ్చింది. ఈ నెల 19న హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఐదుసార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. కానీ ఆయన ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. ఇలా దాదాపుగా ఐదుసార్లు విచారణకు దుమ్మా కొట్టారు. దీంతో ఈడీ అధికారులు కోర్టును ఆశ్రయించగా విచారణకు కేజ్రీవాల్ సహకరించాలని తెలిపింది. దీంతో లిక్కర్ పాలసీ కేసులో మరోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇంతకుముందు 2023 నవంబర్ 2, డిసెంబర్ 21, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది. తాజాగా మరోసారి బుధవారం నోటీసులు ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల ముందు ఈడీ నోటీసులు ఇవ్వడాన్ని ఆప్ తప్పుపడుతోంది. ఉద్దేశ పూర్వకంగానే ఈడీని బీజేపీ అడ్డంపెట్టుకుని వేధిస్తోందని ఆప్ ఆరోపిస్తోంది. తాజా నోటీసుపై కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఆరోసారి కూడా విచారణకు కేజ్రీవాల్ దుమ్మా కొడతారా? లేదంటే హాజరవుతారా? అన్నది వేచి తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే లిక్కర్ పాలసీ కేసులో మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా జైల్లో ఉన్నారు. కొన్ని నెలల నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. పలుమార్లు ఆయనకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అయితే ఇటీవల వివాహ కార్యక్రమం నిమిత్తం మాత్రం తాత్కాలిక బెయిల్‌ను సిసోడియాకు మంజూరు చేసింది. జారండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కూడా జైల్లో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ప్రస్తుతం ఆయన జైల్లో ఉన్నారు.

# అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్రా' ముగింపు వేడుకలు

**సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన సీఎం జగన్**

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్, ఫిబ్రవరి 14: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా వేడుకలు విశాఖ వైఎస్ఆర్ స్టేడియంలో అట్టహాసంగా ముగిసాయి. ముగింపు వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. లేజర్ షో ఆకట్టుకుంది. ముగింపు వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం జగన్ తిలకించారు. వివిధ విభాగాల్లో కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు. ఇక ఈ వేడుకలో సీఎం జగన్ తో పాటు పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సభలో ఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన ప్రత్యేక గీతాన్ని స్టేడియంలో ప్లే చేశారు. ముగింపు వేడుకలకు సీఎం జగన్ హాజరయ్యారు. విశాఖ- ఏలూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను సీఎం జగన్ వీక్షించారు. వేదికపై నుంచి సీఎం జగన్ క్రికెట్ మ్యాచ్ ను తిలకిస్తూ చప్పట్లు కొట్టి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన టీమ్స్‌కు స్వయంగా సీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆడుదాం ఆంధ్రా టోర్నీలో బాగా ఆడిన ప్లేయర్స్ ను జాతీయ స్థాయిలో పొత్సహిస్తున్నట్లు చెప్పారు సీఎం జగన్. మట్టిలోని మాణిక్యాలను సానపట్టగలిగితే అంతర్జాతీయ తీసుకెళ్లొచ్చన్నారు సీఎం. ఇకపై ప్రతీ ఏటా "ఆడుదాం ఆంధ్రా" టోర్నీని నిర్వహిస్తామని సీఎం జగన్ ప్రకటించారు.




గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు ఏపీ ప్రభుత్వం 'ఆడుదాం' ఆంధ్రా అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటికే వివిధ దశలో విజయం సాధించిన వారికి ఈనెల9న నుంచి 13 వరకు ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించారు. అందుకు ముందు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ఈ పోటీలు సాగాయి. వివిధ క్రీడల్లో మొత్తం 25.40 లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు 37 కోట్ల రూపాయల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ ఇచ్చినట్లు సీఎం చెప్పారు. 12.21 కోట్ల రూపాయల బహుమతులు పోటీలో పాలుపంచుకున్న క్రీడాకారులకు ఇచ్చారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com